# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 02, మే 2024 16 పేజీలు






2లో..

# బీఆర్ఎస్ బేకార్ గాళ్లు మనకొద్దు

## కాంగ్రెస్‌లోకి వచ్చే అవకాశవాదులపై మండిపడుతున్న కార్యకర్తలు

కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దంటూ తోట సైదులు అనే కార్యకర్త పెట్రోల్ పోసుకుని నిరసన

కష్టమో నష్టమో పార్టీని మనమే పెంచుకుందాం

అధికార మదంతో మాపై అక్రమాలకు పాల్పడ్డారంటున్న కాంగ్రెస్ క్యాడర్

పార్టీలో చేర్చుకునే అంశంపై ఆచీతూచి వ్యవహరిస్తున్న ముగ్గురు మంత్రులు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: అధికారం శాశ్వతమనుకుని నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించారు. గుట్టలు మింగి కోట్లు కొల్లగొట్టారు. బేకార్‌పనులు చేసి, పైరవీలు చేసి విర్రవీగారు. కాంగ్రెస్‌ను పూచికపుల్లతో సమానంగా చూశారు. ఇష్టం వచ్చినట్టు వ్యవహరించి కాంగ్రెస్ జెండా లేకుండా చేయాలని చూశారు. అంతెందుకు గత డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో కాంగ్రెస్ నామ రూపాల్లేకుండా చేయాలని చూశారు. ముఖ్య నేతలను ప్రధానంగా టార్గెట్ చేసి ఓడించడమే ధ్యేయంగా పనిచేసి చేతకాక చతికిల పడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నంగనా చిలా తేలుకుట్టిన దొంగల్లా కాంగ్రెస్ వంచన చేరేందుకు కుటిల యత్నం చేస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన తల్లిలాంటి కాంగ్రెస్‌పార్టీని కూకటివేళ్లతో పెరికివేయాలని కపట నాటకం ఆడిన అపర కాలకేయులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దు సార్.. అంటూ కాంగ్రెస్ క్యాడర్ ముగ్గురు

## ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- టీడీపీ కార్యాలయానికి వెళ్లి పోస్ట్‌కార్డు ఉద్యమానికి మద్దతు



ఖమ్మం ప్రభాతవార్త:

2వ పేజీలో...













16వ పేజీలో...

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం హీరో వెంకటేష్ కుమార్తె ప్రచారం



మధ్యపేజీలో...

## తగ్గని ఉష్ణతాపం

44 డిగ్రీలు దాటిన ఎండలు

అల్లాడిపోతున్న జనం

వారం రోజుల నుంచి మరింతగా పెరిగిన ఎండ వేడిమి




# బీఆర్ఎస్ బేకార్ గాళ్లు మనకొద్దు

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రులు పొంగులేటి, తుమ్మల, భట్టి విక్రమార్కకు మొరపెట్టుకుంటున్నారు. సరిగ్గా రెండు రోజుల కిందట మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కొంత మంది కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారనీ, అలాంటి వారిని కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దంటూ తోట సైదులు అనే కార్యకర్త పెట్రోల్ పోసుకుని నిరసన వ్యక్తం చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది.

**– పదేండ్లు కాంగ్రెస్ క్యాడర్‌పై ఉక్కుపాదం మోపారు –**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో కాంగ్రెసేతర పార్టీలకు చెందిన ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకులుగా చెలామణి అయిన వారు ప్రధానంగా కాంగ్రెస్ క్యాడర్‌ను నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని గడిచిన పదేండ్లలో వివిధ రకాలుగా వేదింపులకు గురి చేశారని ప్రస్తుత ముగ్గురు మంత్రులకు గుర్తు చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు తమకు ఎదురే లేదని విర్రవీగి, అప్పటి ముఖ్య నాయకుల అండదండలతో సూచనలతో కాంగ్రెస్ క్యాడర్‌పై అనేక తప్పుడు కేసులు మోపి జైళ్ల పాలు చేయడమే కాక, ముఖ్య నాయకులపై రౌడీషీట్లు తెరిపించారని గుర్తు చేస్తున్నారు. దాదాపు పదేండ్లుగా కాంగ్రెస్ క్యాడర్ ఒక విధంగా అరణ్యవాసం, అజ్ఞాత వాసం చేయాల్సి వచ్చింది. ఎన్ని కష్టాలు పడినా హస్తం గుర్తును వీడలేదని కాంగ్రెస్ క్యాడర్ ముఖ్య నాయకత్వానికి గుర్తు చేస్తున్నారు.

**– ఆరోపణలు ఎదుర్కొంటున్న వారే ఆరాటపడుతున్నారు –**

కొందరు వివిధ నియోజకవర్గాలకు చెందిన ముఖ్యమైనా నాయకులుగా చెలామణి అయిన వారు కాంగ్రెస్‌ను టార్గెట్ చేయ్యడం ఒక ఎత్తయితే నాటి అధికార నాయకుల అండదండలతో మట్టి గుట్టలు మాయం చేసి రూ.కోట్లు కొల్లగొట్టినట్టు అధికారులు కేసులు నమోదు చేశారు. పేదలకు పంచాల్సిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో అక్రమంగా రూ.కోట్లలో వసూలు చేసి వందలాది మంది పేదలను దోచుకుతిన్నారని, ఉద్యోగాలు ఇప్పిస్తామని, కాంట్రాక్టులు ఇప్పిస్తామని, దళితబంధు, బీసిబంధు,మైనారిటీబంధు తదితర పథకాల్లో రుణాలు ఇప్పిస్తామని దాదాపు అన్ని నియోజవర్గాల్లోనూ ఆరోపణలు ఎదుర్కొన్న కారణంగానే బీఆర్ఎస్ ప్రజలకు దూరమైపోయింది. ఒక విధంగా వీరి చర్యల ఫలితంగానే ఏకంగా గెలుస్తారని అనుకున్న ఎమ్మెల్యేలు సైతం ఘోరపరాజయాన్ని మూటగట్టుకున్నారు. ఇలాంటి కేటుగాళ్లు అధికారం దూరమై నాలుగు నెలుల కాకముందే మళ్లీ కాంగ్రెస్ వంచన చేరేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ క్యాడర్ మండిపడుతున్నారు. ఇలాంటివాళ్లను పార్టీలోకి చేర్చుకుంటే మన నెత్తిన మనమే నిప్పులుపోసుకున్న వాళ్లం అవుతాము కాస్తంత ఆలోచించి ఇలాంటి రాజకీయ దళారులను నడిరోడ్డుపై నిలబెట్టి శిక్షించాలని,ఇలాంటి వారి మెడలో కాంగ్రెస్ కండువా వేసి అనేక కష్టాలు, నష్టాలు,కేసులు, దాడులు ఎదుర్కొని పార్టీలో ఉన్న నిఖార్సయిన కాంగ్రెస్ క్యాడర్ మనోభావాలు దెబ్బతినేలా చేయవద్దని ముగ్గురు మంత్రులకు విన్నవిస్తున్నారు.

ఇంటి పర్మిషన్లు మొదలు – కోట్ల విలువైన ఇసుక దందా వరకు వీరే

ప్రస్తుతం అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వివిధపార్టీలకు చెందిన కొందరు రాజకీయ దళారులు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు గాను బంధుప్రీతి, రాజకీయ అండదండలు, రాష్ట్రనాయకుల పైరవీలతో కాంగ్రెస్ వంచన చేరేందుకు గాను ప్రయత్నాలు వేగంగా జరుగుతున్న వేళ వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ చేర్చుకోవద్దని కాంగ్రెస్ క్యాడర్ విన్నవిస్తోంది. ఖమ్మం కార్పొరేషన్‌స్థాయిలో ఉన్న కొందరు ప్రజా ప్రతినిధులు, మరికొందరు వ్యాపారులు, ఇసుక వ్యాపారులు, ఇంటి పర్మిషన్ మొదలు కోట్ల విలువైన ఇసుక అమ్మేసి తిరుగులేని ఆర్థిక సామ్రాజ్యాన్ని నిర్మించిన వారు చాలా మంది ప్రస్తుతం కాంగ్రెస్‌లోకి రావాలని ఆరాటపడుతున్న వేళ కాంగ్రెస్ నేతలు, క్యాడర్ వారి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో కాంగ్రెస్‌లో ముఖ్య భూమిక పోషిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి ఇలాంటి రాజకీయ బ్రోకర్ల పట్ల అచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఇటీవల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, దిగ్గజ రాజకీయ నాయకుడిగా, అజాతశత్రువుగా పేరున్న మంత్రి తుమ్మలపై దాడికి పాల్పడేలా వ్యూహం రచించినట్టు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇలాంటి వారిని అంత తేలిగ్గా తీసుకోరన్న చర్చ జరుగుతోంది.

# కార్పొరేట్ శక్తుల సేవలో తరిస్తున్న కేంద్రం ప్రభుత్వం

**– మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**కార్పొరేషన్, మే1, ప్రభాతవార్త:**
కేంద్ర రాష్ట్ర పాలకులు సమస్త ఉత్పత్తులను సృష్టిస్తున్న కార్మిక వర్గాన్ని అణిచివేసి, కార్పొరేట్ శక్తుల సేవలో తరిస్తుందని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేని పురస్కరించుకొని స్థానిక రామనర్సయ్య



విజ్ఞానకేంద్రంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు ముందు ఎన్టీఆర్ సర్కిల్ నుండి బైపాస్ రోడ్డు ఎన్ఎస్పీ క్యాంపుగా రామన నర్సయ్య విజ్ఞాన కేంద్రంకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి.రామయ్య, గుర్రం మచ్చయ్య, ఆవుల ఆశోక్, కె.శ్రీనివాస్, శిరోమణి, ఝాన్సీ, ఆజాద్, మంగతాయి, శోభ, బొమ్మకంటి రమేష్, జలగం రమేష్, తిరుపయ్య, కృష్ణ, పాక లింగన్న, గురవయ్య, కిన్నెర, నారాయణ, ములకలపల్లి, లక్ష్మినారాయణ, పేరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించండి

**ఆదార్ పార్టీ అభ్యర్థి డాక్టర్ శేషగిరిరావు గౌడ్ విజ్ఞప్తి**

**ఖమ్మం ప్రభాతవార్త:**
ఖమ్మం వరంగల్, నల్గొండ, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆదార్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ ఈడ శేషగిరిరావుగౌడ్ కోరారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను ఆదరించాలని ఖమ్మంజిల్లా పెనుబల్లి, తుమ్మలపల్లికి చెందిన తనకు రాజకీయ నేపథ్యం కల్గిన కుటుంబం నుంచి వచ్చానని తన తల్లి సర్పంచ్‌గాను జెడ్పిటిసిగాను పనిచేసిందని పేర్కొన్నారు. విద్యావంతుడైనా తనను ఈ జిల్లా ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పిల్లి సుదర్శన్, కుక్కలనాగయ్యగౌడ్, శామల నాయక్, అనిల్, గద్దర్ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలి

**– విలేకర్ల సమావేశంలో దొరన్నకాలనీ వాసులు**

**ఖమ్మం ప్రభాతవార్త:**
ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరంలోని 58వ డివిజన్ ఆర్‌టిఐ కార్యకర్తలు, దొరన్నకాలనీ వాసులు బూర సైదారావు, జగన్, మద్దెల అఖిల్, నాగపోగు శేఖర్‌లు కోరారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 2012 సంవత్సరం నుంచి నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, కాగా 2021వ సంవత్సరంలో ప్రభుత్వం వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా ఆ ప్రాంతంలో 12 ప్లాట్లు ఖాళీగా ఉండటంతో కొందరు ఆభూములపై కన్నేసి ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఖాళీగా ఉన్న భూములను ప్రభుత్వ అధికారులు స్పందించి పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని వేడుకొన్నారు. ముఖ్యంగా రెవిన్యూ అధికారులు, పోలీస్ డిపార్ట్‌మెంట్



వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నిరుపేదలు ఈ ప్రాంతంలో దశాబ్ద కాలంగా నివాసం ఉంటున్నారని కాయకష్టం చేసుకొని జీవించే తమలాంటి వారిని కొందరు వ్యక్తులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు సైతం రక్షణ లేకుండా పోయి ఒదని నిరుపేదల పట్ల కొందరు వ్యక్తులు దురుసుగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ భూములను కబ్జాలకు గురిచేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో షేక్ సొందు మియా, మున్నెన జగన్, బచ్చలికూర, గురుమూర్తి, రాఘవరపు వెంకటేశ్వర్లు, కొలిపాక వెంకట్, ఎడ్ల శేషగిరి, విజయ్, శ్రీహరి, కోటి, గణేష్, పాపారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

**ఖమ్మం ప్రభాతవార్త:**
విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి సీనియర్ ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాల్సిందే అని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మంనగరంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. భారతరత్న ఇవ్వాలని చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు తెలిపి ఆయన రఘురాంరెడ్డి కలిసి కార్డులపై సంతకాలు చేసి పోస్టు చేశారు. అనంతరం పార్టీ నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేతినేని హరీష్‌లతో కలిసి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లో అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు. ఆ ఫలితంగానే కొత్తవారు రాజకీయాల్లో రాణించగలుగుతున్నారని ప్రశంసించారు. ఎమ్మెల్యే, ఎంపీలు మంత్రులుగా అనేకమందికి ఎన్టీఆర్ రాజకీయ జీవితం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, విద్యా మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు ఎండీముస్తాఫా, కొప్పుల చంద్రశేఖర్‌రావు, బాణోతు ఉత్తేజ్‌నాయక్ పాల్గొన్నారు.

## పువ్వాడను పరామర్శించిన కేసీఆర్

**ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**
బస్సు యాత్రలో భాగంగా ఖమ్మం వచ్చిన మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ మంగళవారం మాజీ ఎమ్మెల్సీ సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావును తన నివాసంలో పరామర్శించారు. సోమవారం ఖమ్మంలో రోడ్‌షోలో పాల్గొన్న కేసీఆర్ రాత్రికి మమతాలోనే బస చేసిన విషయం తెలిసిందే. మంగళవారం కేసీఆర్ పువ్వాడ నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పువ్వాడ సతీమణితో సహా కుటుంబ సభ్యులందరినీ కేసీఆర్ పలకరించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



## కార్మికలోకం కదం తొక్కాలి

**బల్లెపల్లి సెంటర్‌లో ఘనంగా 138వ మేడే ఉత్సవాలు**

**కార్పొరేషన్, మే1, ప్రభాతవార్త:**
మేడే అమరవీరుల త్యాగ స్పూర్తితో కార్మికలోకం కదం తొక్కాలని సిపిఐఎంఎల్‌న్యూడమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మధు ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు విప్లవకుమార్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోళ్ల లక్ష్మీనారాయణ, భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఐ.వెంకన్న, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షులు గుగులోతు పటేల్, నాగేశ్వరరావు, మోహ న్‌రావు, జానారెడ్డి, లక్ష్మీక్రాంతి, మస్తాన్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎంఎల్‌సిగా ఆదరించండి

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ విజయాన్ని చేకూర్చండి**

**ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుడు ఆశోక్‌కుమార్**

**ఖమ్మం ప్రభాతవార్త:**
ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తనకు అఖండ విజయాన్ని చేకూర్చి ఆదరించాలని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, ఆశోక ఆన్‌లైన్ ఆకాడమి చైర్మన్ పాలకూరి ఆశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాకు చెందిన తాను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ, సామాజిక ఉద్యమాల్లో పాల్గొనున్నారని 15 ఏళ్లపాటు జర్నలిస్టు వృత్తిలోనూ అదే విధంగా మరో 10 సంవత్సరాలు లెక్చరర్‌గా పనిచేశారని తెలిపారు.తెలంగాణ ఉద్యమ చరిత్ర, తెలంగాణ చరిత్ర, భారతదేశ చరిత్రలను లక్షలాది మందికి బోధించిన అనుభవం ఉందన్నారు. ప్రభుత్వ టీవి ఛానల్ టి-శాట్, మన టివిలో నిరుపేద విద్యార్థులకు బోదించినట్లు తెలిపారు. ఆశోకా ఆన్‌లైన్ ఆకాడమీ స్థాపించి ఆన్‌లైన్‌లో తక్కువ ఫీజుతో నిరుపేద విద్యార్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. సామాజిక ఉద్యమాలు చేపట్టిన సందర్భంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం తనపై 12 క్రిమినల్ కేసులు నమోదు చేసిందన్నారు.కొన్నాళ్లు జైలు జీవితం గడిపినట్లు తెలిపారు. గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో డిఎస్సీ, గ్రూపు-2 పోస్టులు పెంచాలని, టెట్ నోటిఫికేషన్ వేయాలని గురుకుల పోస్టులు మిగలకుండా సంపూర్ణంగా నింపాలని డిమాండ్ చేస్తూ ఐదు రోజులపాటు అమరణ నిరాహార దీక్ష చేసి విజయం సాధించినట్లు తెలిపారు. వచ్చే గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో తనకు ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.



# ఎన్నికల పారదర్శకతకు అవసరమైన చర్యలు చేపట్టాలి: సీఈవో వికాస్‌రాజ్

*కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:*
ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధానాధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం ఆయన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్లు డి.వేణుగోపాల్, విద్యాచందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి బ్యాలెట్ పేపర్‌ల ఏర్పాటు, హోం ఓటింగ్, ఓటర్‌స్లిప్‌ల పంపిణి తదితర అంశాలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల ఏర్పాటుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లను అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారిగా పంపిణి చేయాలన్నారు. మే3 నుంచి 6వరకు మొదటిదశ, మే8న రెండోదశ హోం ఓటింగ్ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. హోం ఓటింగ్ సమాచారాన్ని ముందుగానే ఓటర్లకు



అందించాలన్నారు. ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటరు గోప్యతకు భంగం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, మొత్తం ప్రక్రీయను వీడియోగ్రఫి చేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణికి చర్యలు తీసుకోవాలని ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. వెబ్‌క్యాస్టింగ్ పోలింగ్ కేంద్రాల వివరాలను సమర్పించాలని, పోలింగ్ కేంద్రాల ఆవరణలో సీసీ కెమెరాల పర్యవేక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణికి తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతు ఓటరు తుది జాబితాను రూపోందించి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆయా పార్టీల అభ్యర్థులకు అందించామన్నారు. ఓటరు సమాచార స్లిప్‌లను బూత్‌స్థాయి అధికారులతో పంపిణి చేస్తున్నామన్నారు. హోం ఓటింగ్, పోస్టల్ ఓటింగ్‌ను వినియోగించుకునే వారి వివరాలను ఓటరు జాబితాలో మార్క్ చేసినట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లి సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ రూంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హోం ఓటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మే4 నుంచి జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి అసెంబ్లి సెగ్మెంట్ పరిధిలో ఈవీఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రిసెప్షన్ కేంద్రం నుంచి కౌటింగ్ స్ట్రాంగ్ రూమ్ వరకు పోలింగ్ సామాగ్రి తరలింపుకు కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. స్టాటిక్ సర్వేలైన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, అకౌంటింగ్ వీడియో సర్వేలైన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్‌శాతం పెరిగేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కాశయ్య, ఎలక్షన్ సూపరింటెండెంట్ దారా ప్రసాద్, ఎన్ఐసీ సుశీల్ తదితరులు పాల్గోన్నారు.

# హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

## - ఎన్నికల ప్రచారంలో పొంగులేటి సతీమణి మాధురి

*లక్ష్మీదేవిపల్లి, మే 1 - ప్రభాతవార్త:*
ప్రజలు బీఆర్ఎస్, బీజేపీలను నమ్మే రోజులు పోయాయని, రాష్ట్రంలో ఘన విజయం





సాధించిన కాంగ్రెస్ పార్టీ దేశంలో కూడా అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ప్రశాంత్‌నగర్ పంచాయతీలో రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. మీమీ ఏరియాల్లో ఉన్న సమస్యలను నాకు వివరిస్తే ఆ సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రితో చెప్పి ఆ పనులు చేయిస్తామన్నారు. మన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, తోట దేవీప్రసన్న, హైమావతి, తూము చౌదరి, ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ, గౌస్ పాషా,



చీకటి కార్తీక్, పాల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్‌ను సన్మానించిన ముస్లీం మతపెద్దలు



*చంద్రుగొండ, మే 1 - ప్రభాతవార్త:*
పదవ తరగతి ఫలితాల్లో చంద్రుగొండ మండలంలోనే 9.5 గ్రేడ్‌తో మొదటి స్థానంలో నిలిచిన మహ్మద్ ఆఫియాను బుధవారం జమాతే ఇస్లామి హింద్, మండల మైనార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. విద్యార్థులు విద్యలో మంచిగా రాణించి మంచి ప్రయోజకులు కావాలని అన్నారు. మీ ప్రతిభతో మీ ఊరికి, తల్లిదండ్రులకు, చదువులుచెప్పిన గురువులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, ఖాజా హుస్సేన్, వాహెద్, అష్రఫ్, అన్వర్, యాకూబ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కారుదిగి హస్తం గూటికి చేరిన ఎంపీటీసీ లంకా



*చంద్రుగొండ, మే 1 - ప్రభాతవార్త:*
బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు తిప్పనపల్లి ఎంపీటీసీ లంకా విజయలక్ష్మీ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం రాష్ట నాయకులుత ఆళ్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆమె వార్డు సభ్యులు, తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి పొంగులేటి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీలో ఉన్న అంతర్గత విబేధాల వల్ల తాను పార్టీ మారాల్సి వచ్చిందని ఎంపీటీసీ అన్నారు. తనని నమ్ముకొని నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అభిప్రాయం మేరకు తాను పార్టీలో చేరానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసం కననమ్మ, బొల్లెపోగు నాగేష్, రామిశెట్టి శ్రీనివాసరావు, దుంప అర్జున్, సయ్యద్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వడదెబ్బకు కంపాటి పుల్లయ్య మృతి

*ములకలపల్లి, మే 1 ప్రభాతవార్త :*
ములకలపల్లి అంబేద్కర్‌నగర్‌కు చెందిన సీపీఐ నాయకులు, మాజీ వార్డుసభ్యులు కంపాటి పుల్లయ్య వడదబ్బెకు మృతిచెందారు. వాంతులతో కళ్లుతిరిగి పడిపోవడంతో కుటుంబసభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించి బుధవారం మరణించారు. ఆయన మృతదేహాన్ని కుటుంబసభ్యులు ఇంటికి తీసుకురావడంతో సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు నరాటి ప్రసాద్, మండల కార్యదర్శి ఎండి.యూసఫ్, నాయకులు నరాటిరమేష్, అనుముల సాయి, పువ్వాల లలితారావు, గొడ్ల చిన్నకొండయ్యలు పుల్లయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పింఆరు. అనంతరం కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. దహన సంస్కారాల నిమిత్తం సీపీఐ ఆధ్వర్యంలో రూ.3వేలు ఆర్థికసాయం, 50 కిలోల బియ్యం కుటుంబసభ్యులకు అందజేశారు.

## పది పరీక్షల్లో కానిస్టేబుల్ కుమార్తెకు 10 జీపీఏ పాయింట్లు - అభినందించిన ఎస్పీ రోహిత్‌రాజు



*కొత్తగూడెం క్రైం, మే 1 - ప్రభాతవార్త:*
మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో కొత్తగూడెం పోలీస్ కంట్రోల్ రూమ్ విభాగంలో కానిస్టేబుల్‌గా నిర్వహిస్తున్న లక్ష్మణ్‌కుమార్తె హరిణి 10కి 10 జీపీఏలు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆమెను అభినందించారు. భవిష్యత్తులో కూడా కష్టపడి చదివి ఉన్నత విద్యలను అభ్యసించి మంచి ఉత్తీర్ణత సాధించి తన తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సీపీఆర్ ఇన్‌స్పెక్టర్ ముత్యం రమేష్‌లు పాల్గొన్నారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో రూ,7,33,500 లక్షలు స్వాధీనం





*దమ్మపేట,ఏజెన్సీ,మే,1,ప్రభాతవార్త ;*
దమ్మపేట మండలం మందలపల్లి ఎస్ ఎస్ టి చెక్‌పోస్ట్ వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో సుమారు రూ. 7,33,500 లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు ఫ్లయింగ్ స్క్వాడ్ టిం హెడ్ పి.చంద్రశేఖర్ విలేకరులకు తెలిపారు.ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండలంలోని పలుదుకాణాల్లో సిగరేట్లు, భీడిలు నిర్వహించే ఓ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ఎటువంటి ఆధారాలు లేకుండా తమ వాహనంలో నగదు తీసుకువెళ్తుండగా తమ సిబ్బంది తనికిలో దొరికాయని స్థానిక పోలీస్ స్టేషన్‌లో నగదు అప్పచేబుతున్నట్లు తెలిపారు.సరైన ఆధారాలు చూపిస్తే నగదు విడుదల చేస్తామన్నారు.ఈ దాడుల్లో ఫ్లయింగ్ ట్యాగ్ సిబ్బంది కానిస్టేబుల్ హరిబాబు,వెంకట్,ఎస్ ఎస్ కానిస్టేబుల్ రమేష్ పాల్గోన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు

*బోనకల్ ,మే,1,ప్రభాతవార్త ;*
మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయం వద్ద మేడే వేడుకలు నిర్వహించారు. సిఐటియు, భవన నిర్మాణ రంగం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీర బాబు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం అధ్యక్షులు ఎస్‌కె.ఖాదర్‌బాబా, చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి అప్పారావు, పార్టీ నాయకులు బిళ్ల విశ్వనాథం, అప్పాచారి, నిర్మాణ రంగం నాయకులు వరికూటి వెంకటి, నిర్మాణ రంగం కార్మికులు పాల్గొన్నారు.




# వాడవాడలా మేడే వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని వాడవాడలా బుధవారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు, సభలు నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆటో డ్రైవర్స్, పెయింటర్స్, ఎలక్ట్రికల్, లారీ వర్కర్స్, టాపీ వర్కర్స్, గ్రామపంచాయతీ కార్మికులు తదితర యూనియన్‌ల ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిపారు. యూనియన్‌ల నాయకులు ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. పట్టణంలోని టాపీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. సీపీయం ఆధ్వర్యంలో బండారు చంద్రరావు భవన్ వద్ద



పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడుమచ్చా వెంకటేశ్వర్లు ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ఇండస్ట్రియల్ ఏరియా యూనియన్ అధ్యక్షుడు దుర్గారావు జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. అదేవిధంగా పాత మార్కెట్‌లో భద్రాచలం ఆదివాసీ సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు పూనెం కృష్ణదొర ఎర్రజెండాను ఆవిష్కరించారు. టీఎస్ యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ సీనియర్ నాయకుడు ఎస్.ఎన్.వీ.ఆర్.రాజా శ్రీనివాస్ అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎం.డీ.నవాబ్, పెద్దినేని శ్రీనివాస్, ట్రేడ్ ఎలక్ట్రికల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చుక్క సుధాకర్, యూత్ నాయకులు గాది విజయ్, మాచినేని భాను, మహిళా నాయకురాలు జాస్తి గంగాభారతి, బీ.శారద, ఎస్కే రసూల్, ఫయాజ్, బీఏఎస్ నాయకులు పూనెం వీరభద్రం, పాయం రవివర్మ, పూనెం నాగేశ్వరరావు, సత్యానారాయణమూర్తి ఇర్ప శ్రీను, కోటేశ్వరరావు, కారం కృష్ణ, ఈశ్వరమ్మ, పెనుబల్లి భద్రమ్మ, యూటీఎఫ్ నాయకులు బీ.రాజు, బీ.బాలు, ఎస్.విజయ్‌కుమార్, టీపీఎస్ ప్రసాద్, శ్రీనివాస్, సత్యనారాయణ, టీ.రమేష్, అనసూయ, ఆశాలత, ఎం.మోహన్, కొమరం శ్రీనివాస్, ఏ.రమేష్, పాల్గొన్నారు.

## రావులపల్లి రాంప్రసాద్‌ను అభినందించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌ను భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన బస్సు యాత్ర సందర్భంగా కొత్తగూడెంకు వచ్చిన కేసీఆర్‌ను రావులపల్లి కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కీలక భూమిక పోషించిన రావులపల్లిని కేసీఆర్ అభినందించారు. ఎంపీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలుపుకు కృషి చేయాలని సూచించారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకుడు అకోజు సునీల్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి కూలీలకు మౌళిక వసతులు కల్పించాలి

**-గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి**

**-జిల్లా డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఉపాధి కూలీలకు టెంట్ ఏర్పాటు చేయాలని, వారికి మంచినీటి సౌకర్యం ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని జడ్పీడిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో జములారెడ్డి అధ్యక్షతన అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బందితో బుధవారం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు నీడ కొరకు టెంట్ ఏర్పాటు, మంచినీటి సదుపాయం, ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజు ఈజీఎస్ స్టాఫ్‌తో పాటు కార్యదర్శులు పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా మంచినీటి కొరత రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ రవితేజ, ఈజీఎస్ ఇంచార్జ్ ఈసీ వెంకట్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి సరికాదు -టీపీటీఎఫ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన భావ ప్రకటన స్వేచ్ఛపై మతోన్మాద ఫాసిస్టు అల్లరి మూకల దాడి సరికాదని తెలంగాణ ప్రోగ్రెసివ్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి అన్నారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మునిగడప రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత నెల 29న తేదీన కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్లో లౌకిక విలువలు -సాహిత్యం ప్రధాన ఎజెండాగా సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కవులు, రచయితలు, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరైన సదస్సులోకి అనుమతి లేకుండా మతోన్మాద ఫాసిస్టు అల్లరి మూకలు ప్రవేశించి కవులు, డా.పసునూరి రవీందర్, మెర్సీ మార్గరేట్, నరేష్‌కుమార్, సుఫిలను లక్ష్యంగా చేసుకుని భౌతిక దాడులకు పాల్పడడం, హాజరైన కవులు, కళాకారులు, రచయితలను దుర్భాషలాడడం లాంటి ఫాసిస్టు విధానాలను తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని అన్నారు. అల్లరి మూకలపై చట్టపరమైన చర్యలు తీసుకుని, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని వారు సంబంధిత ప్రభుత్వ అధికారులను కోరారు. అదేవిధంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుటారి రాజు, గుగులోత్ హరిలాల్, రాష్ట్ర కౌన్సిలర్లు బీ.ప్రసాదరావు, కే.మాధవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, బీ.రమేష్, పీ.గంగరాజు, ఎన్.కృష్ణబాబు, బీ.బాలు, కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల కేంద్రంలోని మిషన్ భగీరథ కార్మికులు ఐఎఫ్‌టీ యూ ఆధ్వర్యంలో బుధవారం మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ నాయకులు రెడ్డి మాట్లాడుతూ .. కార్మికవర్గం చైతన్యవంతంగా మేడే స్ఫూర్తితో హక్కులకై పోరాడాలని, పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని మోడీ ప్రభుత్వానికి ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన జడ్పీటీసీ ఇర్ప శాంత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మండలంలోని విద్యార్థిని, విద్యార్థులందరికి జడ్పీటీసీ ఇర్ప శాంత అభినందనలు తెలుపుతున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, మంచి క్రమశిక్షణతో పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించుటకు అనునిత్యం కృషి చేసిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు, హెచ్.ఎంలకు, ప్రిన్సిపల్‌లకు, ఎమ్ఈవో జంబీలాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహ పడకుండా వారు మళ్ళీ సప్లమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని కోరుకున్నారు. విద్యార్థులు సున్నితమైన మనస్సుతో ఉంటారు కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులందరూ వారి పిల్లలకు మనోధైర్యం కల్పించి, విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే విధంగా మంచి శిక్షణ ఇప్పించాలని జడ్పీటీసీ ఇర్ప శాంత కోరారు. ఓటమి గెలుపుకు పునాది కనక విద్యార్థులు అధైర్య పడకుండా ఫెయిల్ అయ్యామని కృంగిపోకుండా మళ్ళీ కష్టపడి చదివి, మంచి మార్కులు సాధించాలని తెలిపారు.

## ఎర్రజెండా సాక్షిగా కార్మిక హక్కులకై కొట్లాడుదాం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ సీపీఐ ఎం.ఎల్‌న్యూడెమోక్రసీ నాయకులు ముత్యాల నారాయణ ఎగురవేశారు. బుధవారం మేడేను పురస్కరించుకుని ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, పాల్వంచ సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబులు ప్రసంగించారు. మేడే స్ఫూర్తితో ఎర్రజెండా సాక్షిగా కార్మిక హక్కుల సాధనకు పోరాడదామని, కార్మికులంతా ఏకమై మతోన్మాద బీజేపీను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ న్యూడెమోక్రసీ నాయకులు కార్మికులు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఆరెంపుల రాజేష్, కళింగరెడ్డి, చేరలు, లక్ష్మణ్, మహిళా సంఘం నాయకులు అలివేలు, చిన్నామ్మాయి పాల్గొన్నారు.



# మోదీ ప్రధాని కావాలంటే ఇక్కడ బీజేపీకి ఓటు వేయాలి





**ఎర్రుపాలెం, మే 1, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుందని, పార్లమెంట్ ఎన్నికల్లో మోసపు మాటలు చెప్పేందుకు మళ్ళీ వస్తున్నారని వారిని నిలదీయాలని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు పేర్కొన్నారు. ఎర్రుపాలెంలో బుధవారం బీజేపీ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంఆర్పీఎస్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తాండ్ర వినోదరావు, మాజీమంత్రి విజయరామారావుకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తాండ్ర వినోదరావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, మళ్లీ కొత్త అబద్దాలతో వస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఖమ్మం ఏంపావం చేసిందని, 10ఏళ్ల నుంచి అభివృద్ధి లేదు, పరిశ్రమలు లేవు, వ్యవసాయ లేదు, ఐటీ రంగం ఇతర ఉపాధి అవకాశాలు కూడా లేవన్నారు. గ్యారెంటీలు అయిపోయాయని, రిజర్వేషన్లు రద్దని కొత్త డ్రామాకు తెరలేపి దొంగ వీడియోలు తయారుచేస్తున్నారని మండిపడ్డారు. కరోనా సమయంలో రేషన్ బియ్యం అందజేసిందని మోదీ ప్రభుత్వమేనన్నారు. ఢిల్లీకి పంపించండి ఖమ్మం సమగ్రాభివృద్ధికి పాటుపడతానన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. మాజీమంత్రి విజయరామారావు మాట్లాడుతూ మోదీ ప్రధాని కావాలంటే ఇక్కడ బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తామని అనేక పార్టీలు మోసం చేశాయని, బీజేపీ మాత్రం మోదీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేసి వర్గీకరణ దిశగా అడుగులు వేస్తుందని అందుకే బీజేపీ పార్టీకి మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, అసెంబ్లీ ఇన్చార్జ్ దేవర కోటేశ్వరరావు, ఎర్రుపాలెం, మధిర మండల అధ్యక్షులు నూతక్కి నర్సింహారావు, పాపట్ల రమేష్, నాయకులు గరిడేపల్లి వేణు, విజయ రాజు, చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, కోట హనుమంతు, ఎంఆర్పీఎస్ నాయకులు మాచర్ల క్రాంతి, తాటికొండ రామారావు, బలవంతపు నర్సింహారావు, మేకల వరయ్య, కొండూరి రాజేష్, గట్టికొండ కిషోర్, మందా అశోక్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు

**మధిరరూరల్, మే 1, ప్రభాతవార్త:** మధిర మండలంలో బుధవారం సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, ఎస్డబ్ల్యూఎఫ్, టీఎస్యూటీఎఫ్, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో అరుణ పతాకాన్ని సీపీఐ మండల కార్యదర్శి పూట్ల కొండలరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ, మందడపు రాణి, పంగా శేషగిరిరావు



పాల్గొన్నారు. మధిర సబ్డివిజన్ విద్యుత్శాఖ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఆయూనియన్ వైరా డివిజన్ అధ్యక్షుడు జి.నర్సింహారెడ్డి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మధిర సబ్డివిజన్ పరిధిలోని మధిర, ఎర్రుపాలెం మండలాల విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మధిరలోని మార్కెట్యార్డు, బంజారాకాలనీలోని



ధనకొండ స్తూపం వద్ద, లడకబజార్, అంబేద్కర్ సెంటర్ నందు మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు శీలం నర్సింహారావు, నాయకులు మండవ ఫణీంద్రకుమారి, పడకంటి మురళీ, వజ్రాణపు మధు, జయ, నాగమల్లేశ్వరరావు, పుల్లారావు, నామాల శ్రీను, రాము, దుర్గయ్య, శ్రీను, కృష్ణ, అవల శ్రీనివాసరావు, మాధవరావు, సాంబయ్య, భాస్కర్, సంపసాల యలమంద పాల్గొన్నారు. టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ఎంప్లాయిస్ యూనియన్ జెండాను మాజీ డివిజన్ సెక్రటరీ గద్దమణుగు మోహన్రావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.రామచంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణకుమారి, మధిర డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎం.గోపాలరావు, షేక్.నాగూల్మీరా, విష్ణువర్ధన్రావు, సీపీఐ డివిజన్ బాధ్యుడు బెజవాడ రవిబాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు. ఎస్డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో జెండాను సీనియర్ కామ్రేడ్ తల్లపురెడ్డి చిన్న నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, కె.శ్రీనివాసరావు, వెంకన్న, వెంకట్రావమ్మ, వెంకటలక్ష్మీ, గద్దల నాగేశ్వరరావు, ఐ.నాగేశ్వరరావు, బి.రామారావు, బిక్షపతి పాల్గొన్నారు. టీఎస్యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆసంఘం మాజీ జిల్లా కార్యదర్శి



రావిరాల లక్ష్మణ్రావు యూటీఎఫ్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.నాగూర్వలి, ఏ.వినోదరావు, ఈ.వీరయ్య, భాస్కర్రావు, కళావతి, మహేంద్రకుమార్, భీమ్శంకర్రావ్, తాళ్లూరి ఆంజనేయులు, తలుపుల సాంబయ్య, డి.రమేష్, వి.సాంబయ్య, లోకేష్కుమార్, భూలక్ష్మీ, సుజాత, హసీనాబేగం, పి.నాగేశ్వరరావు, జె.లక్ష్మణ్, రవికుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**బోనకల్, మే 01 ప్రభాతవార్త** మండలంలోని రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్లో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాన్ని సిపిఐ మాజీ మండల కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మినేని హనుమంతరావు ఎగురవేశారు. కలకోటలో సిపిఐ సీనియర్ నాయకులు యంగల యేలేసు, మోటమర్రిలో సిపిఐ నాయకురాలు వంగాల పిచ్చమ్మలు పార్టీ పతాకాలను ఎ గురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ కార్మిక రాజ్యం వచ్చినపుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోగుతామని, కార్మిక చట్టాలు పటిష్ఠంగా అమలు జరుగుతాయన్నారు. ప్రస్తుతం నరేంద్ర మోడి ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మిక చట్టాలన్నీ యాజమానులకు అనుకూలంగా మార్చి వేసిందన్నారు. సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలతో కూడిన ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శులు ఏలూరి పూర్ణచంద్, యంగల పెద్ద రమేష్, బుర్రి నాగేశ్వరరావు, వల్లెబోయిన జానయ్య, తూము కోటయ్య, కొంగర రామారావు, బొమ్మినేని కొండల రావు, తోటపల్లి ఆనందరావు, మరీదు ఈశ్వరమ్మ, ఎదులా సత్యం, మరీదు వెంకటేశ్వర్లు, బొమ్మినేని నాగేశ్వరరావు, మాతంగి శ్రీను, బలుగురి అప్పయ్య, వెంగల వెంకటమ్మ, వంగల కృష్ణ, వంగాల నరేంద్ర, వంగల బ్రహ్మం, మరీదు శ్రీను, గుడిద వెంకటేశ్వర్లు, రాయుడు రంగమ్మ, మరీదు మల్లయ్య తదితరులు ఉన్నారు.

## కార్మికుల రక్తం నుంచి పుట్టిందే ఎర్రజెండా



**బోనకల్, మే 01 ప్రభాతవార్త** బూర్జువా పార్టీల జెండాల వారు తయారు చేసుకున్నామని కాని ఎర్రజెండా మాత్రం కార్మికుల రక్తం నుంచి పుట్టిన జెండా అని ఆ జెండాకు ప్రపంచంలో ఎంతో విలువ ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. దొండపాటి నాగేశ్వరరావు సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, నాయకులు బోయినపల్లి వీరబాబు, గండు సైదులు, పిల్లల మర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, కొంగర గోపి, పెద్దపోలు కోటేశ్వరరావు, కళ్యాణ బుచ్చయ్య, బిల్లా విశ్వనాథం, గుగులోత్ నరేష్, మచ్చ గురవయ్య, బూక్యా శ్రీనివాసరావు, షేక్ ఖాదర్ బాబా, బాబు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి సుందరయ్య

పేదల ఆశాజ్యోతి అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పుచ్చలపల్లి సుందరయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ వీరబాబులు పూలమాల వేసి నివాళ్లర్పించారు.

## ఘనంగా మేడే వేడుకలు



**ఎర్రుపాలెం, మే 1, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మేడే వేడుకలను ఎర్రుపాలెంలో ఘనంగా నిర్వహించారు. సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఎర్రుపాలెంతోపాటు మీనవోలు, మాముునూరు, భీమవరం, రేమిడిచర్ల, రామాపురం, వెంకటాపురం, నర్సింహాపురం, పెగళ్లపాడు, గుంటుపల్లి గోపారం, బంజర, కండ్రిక తదితర గ్రామాల్లో జెండాలను ఎగురవేశారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలి



**మధిరరూరల్, మే 1, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మాటూరుపేట శ్రీసీతారామాంజనేయ కళాపరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, గద్దం సుబ్బారావు ఆకాంక్షించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మూడోర్యాంకు సాధించిన మామిళ్లపల్లి వర్షను బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మానవ సంబంధాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మామిళ్లపల్లి కృష్ణప్రసాద్ దంపతులు పాల్గొన్నారు.

## సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే





*కొత్తగూడెం అర్బన్, మే 1 - ప్రభాతవార్త:*
ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని కార్మికుల అడ్డాలు, కాలనీల్లో సీపీఐ, ఏఐటీయూసీ జెండాల రెపరెపలాడాయి. మేడే ఔన్నత్యాన్ని చాటిచెప్తూ కార్మికులు, కర్షకులు ప్రదర్శనలు నిర్వహించారు. మేడే సందర్భంగా బుధవారం ఆటో కార్మికులు, భవన నిర్మాణ హమాలీలు, కార్మికుల అడ్డాలు, పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్, ఆర్టీసీ, కార్మిక వాడలు, బస్తీలు, కార్మిక క్షేత్రాలు, పార్టీ కార్యాలయాల్లో అరుణ పతాకాన్ని ఎగురవేశారు. చికాగో అమరవీరులకు నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. పోస్టాఫీస్, ఎంజీరోడ్‌లో ప్రదర్శన చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్ట సభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలీకాం, రైల్వే, బ్యాంకులు, ఎల్ఐసీ, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కూడా అదానీ, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పగించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గారాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నరేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, కౌన్సిలర్లు నేరెళ్ల సమైక్య, బోయిన విజయకుమార్, సత్యనారాయణచారీలు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో రామవరం ఉన్నత పాఠశాల 26 మంది ఉత్తీర్ణత

*రామవరం, మే 1 - ప్రభాతవార్త:*
పదవ తరగతి ఫలితాల్లో రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొత్తం 27 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 26 మంది విద్యార్థులు పాసయ్యారు. పాఠశాలకు చెందిన ఎండీ మెహర్, ఎండీ షమ్మాపవార్‌లు 8.8 జీపీఏలు సాధించగా హిమబిందు 8.2 జీపీఏ సాధించింది. హెచ్ఎం ప్రభుదయాళ్ మాట్లాడుతూ... రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ సారి 96 శాతం ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూపు దుస్తులు, శుద్ధిచేయబడిన తాగునీరు అందిస్తుం న్నామన్నారు. ఉచితంగా విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందిస్తు న్నామని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులతో నాణ్యమైన విద్య అందుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కష్టపడి చదివిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కార్మిక చట్టాల పునరుద్ధరణకు బీజేపీని ఓడిద్దాం



*జూలూరుపాడు, మే 1 - ప్రభాతవార్త::*
ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా జూలూరుపాడు వెంగన్నపాలెం గుండెపుడి, పాపకొల్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో పౌర ప్రజాస్వామ్య పాలన అంతమైందని, పెట్టుబడిదారి విధానం కొనసాగుతుందని, కార్మిక వర్గం దిశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు, 29 చట్టాలను సమూలంగా రద్దు చేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కోడ్‌లను తెచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా, ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, షేక్ చాంద్‌పాషా, గుడిమెట్ల సీతయ్య, చెరుకు మల్లి రాజేశ్వరరావు, గుండెపిన్ని మధు, కొండ వీరయ్య, తాతా నరసింహారావు, బదుగు వీరసప్వామి, పగడాల అఖిల్, పసుపులేటి పవన్, కత్తి గోపి, బరిగడ రమేష్, కల్లోజి భాస్కర్, ఇల్లంగి, బర్ల బాబురావులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



*రుద్రంపూర్, మే 1 - ప్రభాతవార్త:*
మేడే సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లలో మేడే జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా బ్రాంచి సెక్రటరీ మల్లికార్జున్‌రావు పాల్గొని జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, గట్టయ్య, రాములు, నాగేశ్వరరావు, హుమాయున్, తోట రాజు, రాంచందర్, సందెబోయిన శ్రీనివాస్, గుమ్మడి వీరయ్య, రాంచందర్, మల్లయ్య, రాజేశ్వరరావు, సాంబమూర్తి, కమల్, ఈశ్వరయ్య, భూక్యా రమేష్, కుర్ర రమేష్, ఓం ప్రకాష్, రమణ, దాసరి శ్రీను, నారాయణ, రాయలింగు, రమేష్‌లు పాల్గొన్నారు.

## హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ సీనియర్ నేతలు





*కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త:*
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ అయిన హస్తం గురునత పార్టీలోకి పలు పార్టీల నుంచి భారీగా వలసలు మొదలయ్యాయి. ఇటీవల కాలంలో టీఆర్ఎస్ సీనియర్ నేతలు, రాష్ట్రస్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా అదే చేరికల పర్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. తాజాగా బీఆర్ఎస్ సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి వెంకటేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు లగడపాటి రమేష్‌చంద్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే తమకు మంచి భవిష్యతున ఉంటుందని భావించి నాయకులు ఒక్కొక్కరుగా వలసలు వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో మంత్రి పొంగులేటి నివాసంలో వీరంతా పార్టీలో చేరగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## మేడే ఎర్రజెండా ఔన్నత్యాన్ని ఎత్తిపడుదాం



*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 1 - ప్రభాతవార్త:*
చికాగో నగరంలో చిందించిన రక్తంతో తడిసిన 138వ మేడే ఎర్రజెండా ఔన్నత్యాన్ని ఎత్తిపడదామని... కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు కందగట్ల సురేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఆసంఘంకార్యాలయంలో జిల్లా నాయకుడు భూక్యా కిషన్ అధ్యక్షతన నిర్వహించిన మేడే వేడుకల్లో ఎనీనడ నేత ఉప్పరపోయిన రాంమూర్తి పతాకావిష్కరణ చేశారు. అనంతరం సురేందర్ మాట్లాడుతూ... గొప్ప చరిత్ర కలిగిన చట్టాలను మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను 2020 విద్యుత్‌సంస్కరణ చట్టాలను, పెటుట్బడి దారులకు అదానీ, అంబానీ పాద సేవకు అంకితమైన మోడీ ప్రభుత్వం పాసిస్టు నిర్బంధాన్ని నియంత పాలన తీసుకురావడం సరికాదని, దీన్ని కార్మికలోకం వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సంజీవరావు, బానోత్ రాజేష్, రాజు, రాజేష్, వెంకన్న, శ్రీను, ఆనంద్, సోమాచారీ, రహీం, డేవీడ్ రాజు, నరేష్, యుగేందర్, మాధవరావులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఓటరు చైతన్యంపై విద్యార్థుల ప్రదర్శన



*కొత్తగూడెం కలెక్టరేట్, మే1 - ప్రభాతవార్త:*
ఓటరు చైతన్య కార్యక్రమాల్లో భాగంగా ఓటు ప్రాధాన్యతపై విద్యార్థులు ప్రదర్శనను నిర్వహించారు. బుధవారం పాల్వంచ మిట్టగూడెంలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రి (బాలురు) కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెంట్స్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ నినాదాలతో కూడిన ప్రదర్శన చేశారు. ప్రధానకూడలి వద్ద మానవ హారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా పలు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఓటుతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అనూష, పిఐస్టాఫ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రోడ్‌షో గ్రాండ్ సక్సెస్: కూసన వీరభద్రం



*కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త:*
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మంగళవారం రాత్రి కొత్తగూడెంలో నిర్వహించిన రోడ్‌షో గ్రాండ్ సక్సెస్ అయింది. బాబూక్యాంప్ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం మాట్లాడుఏతూ... తెలంగాణ రథసారధి, అభివృద్ధి ప్రధాత, కేసీఆర్‌ని స్వయంగా చూసి ఆయనిచ్చే ఉత్తేజిత ప్రసంగాన్ని వినేందుకు కొత్తగూడెం పట్టణం, దాని పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గులాబీ శ్రేణులు, మహిళలు, యువత భారీగా తరలి వచ్చారన్నారు. ఈ రోడ్‌షోను సకెస్స్ చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లండి సదా, ఎలుక చందర్, హమీద్, ఖాజా, రాజయ్య, పవన్, నవీన్‌లు పాల్గొన్నారు.

## మేడే జెండా ఎగురవేసిన కాపు కృష్ణ



*కొత్తగూడెం అర్బన్, మే 1 - ప్రభాతవార్త:*
టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కూసన వీరభద్రం ఆధ్వర్యంలో రామవరం టీబీజీకేఎస్ ఏరియా కార్యాలయంలో మేడే వేడుకలు జరిగాయి. మేడే జెండాను ఎగురవేశారు. కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి టీబీజీకేఎస్ యూనియన్ తోడుగా ఉంటుందని అన్నారు. గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుంచి నిన్నమొన్నటి వరకు కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా పనిచేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో తొగరు రాజశేఖర్, తుమ్మ శ్రీనివాస్, రాజయ్య, బూర్గుల రవికుమార్, విజయ్, మురళి, బెనర్జీ, వెంకటేష్, జైపాల్, సూరజ్, శైలేష్, అరుణ్, అమరేందర్, చందు, ఖాజా పాల్గొన్నారు.

# మతోన్మాద మూకల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

## -మేడే వేడుకల్లో నాయకులు





**ములకలపల్లి, మే 1 ప్రభాతవార్త :**

మతోన్మాద మూకల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుటూరి కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, పంచాయతీ వర్కర్ల సంఘం, హమాలీ కార్మిక సంఘం, పొగళ్లపల్లి హమాలీ వర్కర్ల సంఘం, పెట్రోల్‌బంకులు, మాధారం నర్సరీ యూనియన్, ఆశా, మధ్యాహ్నభోజన వర్కర్ల సంఘం, ఇటుక బట్టీ వర్కర్ల సంఘం, వివిధ పనిప్రాంతాల్లో ఘనంగా మేడే వేడుకలు నిర్వహింజి జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చి కార్మిక చట్టాలకు బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని, కార్మిక చట్టాల రక్షణకై భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రించాలని, మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు దేశసంపదను దారాధత్తం చేస్తుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుబ్బా ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓరుగంటి శ్రీను, మండల అధ్యక్షులు సూరం పుల్లారావు, పంచాయతీ వర్కర్ల సంఘం జిల్లా నాయకులు గంటా శ్రీనివాస్, బైరు ప్రసాద్, శ్రీను, పొక్కిలి దానియేలు, రుక్మథరావు, మేకల రమేష్, కొక్కెరగడ్డ సతీష్, కోంద్రు నాగరాజు, ఆశా కార్మిక నాయకురాలు అన్నవరపు శైలజ, నల్లి సుజాత, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో.....

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ములకలపల్లి, జగన్నాధపురం, రాజుపేట, చాపరాలపల్లి, పూసుగూడెం, పొగళ్లపల్లి, హమాలీ, బిల్డింగ్, గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికవర్గానికి 8 గంటల పనిదినం, కార్మిక చట్టాలు, పనికితగిన వేతనం, యూనియన్ల ఏర్పాటు వంటి ఎన్నో హక్కుల కోసం పోరాడిన జెండా ఎర్రజెండా అన్నారు. ఏఐటీయూసీకి దేశంలో అనేక కార్మిక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందన్నారు. అనంతరం నరాటిని కార్మిక సంఘ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.యూసఫ్, నరాటి రమేష్, ఎస్‌కె.జబ్బార్, అనుముల సాయి, నకిరికంటి పుల్లారావు, మిర్యాల వెంకన్న, పఠాన్ ఖాసీం, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, మోట రవి, మహేష్, శేఖర్, రంగారావు, నారం సునీత, రాజేశ్వరి, పద్మలు పాల్గొన్నారు.

=

## దోపిడి, దౌర్జన్యాలు ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుంది: మచ్చా





**కొత్తగూడెం/చుంచుపల్లి, మే 1 - ప్రభాతవార్త::**

దోపిడిదారులకు ఎర్రజెండా సింహస్వప్నంగా మారిన రోజే మేడే అని, దోపిడి దౌర్జన్యాలు ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. చుంచుపల్లి, హనుమాన్ బస్తీ, గొల్లగూడెం, కూలీలైన్‌లోని పలు ప్రాంతాల్లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు ఆవిష్కరించారు. మానవుని శ్రమను దోచుకుంటూ 22 గంటలు, 18 గంటలు, 16 గంటల వరకు పనిచేపిస్తూ తమ లాభాల కోసం మనుషుల జీవితాలతో చెలగాటమాడుతున్న రోజుల్లో అమెరికాలో ఉన్న పెట్టుబడి దారులకు, దోపిడి దొంగలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించిన వీరులపై తుపాకీ గుండ్లకు తమ ప్రాణాలను పణంగా పెట్టిన రోజే మేడే అన్నారు. అమరవీరుల త్యాగం వృధా కాకుండా కార్మికుల, పెట్టుబడి దారులకు, దోపిడీ దొంగలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించిన వీరు లపై తుపాకీ గుండ్లకు తమ ప్రాణాలను పెట్టిన రోజే మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో లిక్కి బాలరాజు, కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్, రాజు, బాబన్న, బాలకృష్ణ, సిద్దెల రాములు, రఘు, బాబురావు, జయలక్ష్మీలు పాల్గొన్నారు.

## రఘురామ గెలుపు కోసం ప్రచారం



**రుద్రంపూర్, మే 1 - ప్రభాతవార్త::**

రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో ఏడు వార్డుల నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో ఇంచార్జిగా నాగేంద్ర త్రివేది, బోయినపల్లి సురేష్, ఎండీ రజాక్‌లు మాట్లాడుతూ... మిత్రపక్షాలు బలపర్చిన సీపీఐ, సీపీఎం, టీజేఎస్, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయానికి కృషి చేస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా పొంగులేటి సతీమణి మాధురి రామవరంలోని పాత పోస్టాఫీస్ ఏరియాలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సత్యరాజ్, శ్రీనివాస్‌రెడినడ, మోహన్, హుస్సేన్, సమ్మయ్య, సారంగపాణి, జానీ, హరిసింగ్, నాగరాజు, అబ్బాస్, ప్రదీప్, శ్యాంనాయక్, రామచంద్ర, వాలి, కే.శివ, జావీద్, కొమరయ్య, మధు, ఆర్.శ్రీనివాస్, చింటు, బత్తిని రాజశేఖర్, శ్రీనులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మేడే



**జూలూరుపాడు, మే 1 - ప్రభాతవార్త:**

మేడే వేడుకలను బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకడులు కాకటి లక్ష్మీనారాయణ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ: అధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, మంగీలాల్ నాయక్, వేల్పుల నరసింహారావు, కొదుమూరి కోటేశ్వరరావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, నర్వినేని పుల్లారావు, పోతురాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులిహోర పంపిణీ చేశారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దాం



**పాల్వంచ అర్బన్, మే 1 - ప్రభాతవార్త:**

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. 138వ మేడే సందర్భంగా పాల్వంచ పట్టణ, మండల పరిధిలోని 20 సెంటర్లలో ఆరుణ పతాకాలు ఆవిష్కరించారు. ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో నగరంలో ఉవ్వెత్తున సాగిన పోరాటంలో ఎందరో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేశారని, వారి త్యాగ ఫలితమే మనం ఇప్పుడు అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నరహరి నాగేశ్వరరావు, శనిగరపు శ్రీనివాస్, ఇట్టి వెంకట్రావ్, కోరె కృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు





**పాల్వంచ, మే 1 - ప్రభాతవార్త:**

ప్రపంచ కార్మిక 138వ మేడే దినోత్సవం సందర్భంగా కేటీపీఎస్ పాండురంగాపురం సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మేడే ఉత్సవాలు నిర్వహించారు. టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ పాల్గొని పతాకావిష్కరణ చేశారు. అదే విధంగా కేటీపీఎస్ ఏడో దశలో రీజినల్ అద్యక్షుడు తోట కోటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భగా రమేష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలను ప్రైవేట్‌పరం చేసేందుకు చూస్తోందని, విద్యుత్ కార్మికులు, కార్మిక సంఘాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. మనమందరం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో దంచనాల రాంబాబు, ఆర్.శ్రీనివాస్, కట్టా శ్రీధర్, తోట కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, రీజినల్ ట్రెజరర్ కోటి లింగం, రవికుమార్, సుభాని, విజయ్ శంకర్, బరిగడ రామారావు, ధర్మపురి నాగేశ్వరరావు, అమీన్, సల్లం పరమేష్, సత్యం, నారందాసు వెంకటేశ్వర్లు, కాలువ రవికుమార్ యాదవ్, పద్మాకర్ రాజు, దుంపటి శ్రీను, డి.ప్రభాకర్, మహ్మద్ పటాన్ ఖాన్, ఖమ్మం శ్రీను, మహేందర్, ఖదీర్, బన్సీలాల్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే



**కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త::**

మేడేను పురస్కరించుకొని పోస్టాఫీస్ సెంటర్‌లో, సెంట్రల్ ఐఎన్‌టీయూసీ ఆఫీస్‌లో జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ అధ్యక్షతన జెండా ఆవిష్కరించారు. వీరితో పాటు ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కార్పోరేట్ ఉపాధ్యక్షుడు పీతాంబరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కార్మిక దినోత్సవం మూలాలు మనకు 19వ శతాబ్దంలో కనిపిస్తాయని, అప్పుడు అమెరికాలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడారని, మే 1వ తేదీన 1886లో దాదాపు 2 లక్షల మంది కార్మికులు ఎనిమిది గంటల పనిదినాన్ని డిమాండ్ చేస్తూ భారీ సమ్మెకు దిగారన్నారు. అమెరికాలో ప్రారంభమైన ఈ ఉద్యమం అటు ఐరోపా దేశ్శాలకు కూడా పాకిందని, చికాగోలో హింసాత్మకంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ కుమార్, తిరుపతిరావు, గోపు కుమారస్వామి, సాగర్, పోశం శ్రీనివాస్, లక్ష్మణరావు, విప్లవరెడ్డి, జల్లి కిరణ్, పీఆర్‌సీ రెడ్డి, దుర్గాప్రసాద్, జే.శ్రీనివాస్, సురేంద్రబాబు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**చంద్రుగొండ, మే 1 - ప్రభాతవార్త:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఉమర్ డిమాండ్ చేశారు. బుధవారం కరిసెల బోడు, వంక నంబర్, బాల్యతండా, బెండాలపాడు గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎర్ర జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వరికుటి వెంకనరటావ్, బదావత్ బాలు, ముత్యాలు, బానోత్ బాలు, తేజావత్ భీముడు పాల్గొన్నారు.

వార్త





# ఆరోగ్య శ్రీ సేవల బంద్‌కు.. సన్నాహాలు?

**రాష్ట్రంలో వెయ్యికోట్ల మేర నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు బకాయిలు**

**ఖమ్మంలో 20కోట్లమేర నిలిచిపోయిన చెల్లింపులు**

**ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదల చేసేందుకు డాక్టర్లు కసరత్తు**

**ఖమ్మం ప్రభాతవార్త:** నిరుపేదలకు ఆయుష్‌పోస్తున్న సంజీవని ఆరోగ్యశ్రీ సేవలకు బ్రేక్‌పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. రెక్కాడితే డొక్కాడని కడు పేదలకు ఈ పథకం ఒక సంజీవనిలా పనిచేస్తుంది. 2009 నాటి నుంచి నేటి వరకు ఆరోగ్యశ్రీ సేవలు ద్వారా లక్షలాది మందికి జీవం పోసింది. అనేక గుండె చప్పుళ్లకు ప్రాణంపోస్తూ లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన పథకం రాజీవ్ ఆరోగ్యశ్రీ. అటువంటి పథకానికి ఆద్యం పోస్తూ ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంకురార్పణ చేపట్టి ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా తమ సేవలు ద్వారా ప్రశంసలు అందుకున్నారు. ప్రజాదరణ పొందిన ఇటువంటి పథకానికి నేడు ఆటుపోట్లు ఎదురవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కేసీఆర్ పాలనలో ఈ పథకం కొంత మేరకు ఆజ్యం పోస్తూ ముందుకు కొనసాగింది.కాలక్రమేణ పాలకులు మారిన ఈ పథకం మాత్రం కొనసాగుతూనే ఉంది.

– నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు వెయ్యికోట్ల చెల్లింపులు నిలిచిపోయాయి–

రాష్ట్రంలో విస్తృతంగా పనిచేస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు తెలంగాణ ప్రభుత్వం దాదాపు వెయ్యి కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. గత కేసీఆర్‌పాలనలో పెండింగ్‌లో ఉన్న ఈ పెద్ద మొత్తం నిధులు ఆయా ఆస్పత్రులకు జమచేయాల్సి ఉంది. గత 11నెలలుగా రాష్ట్రంలోని అన్ని నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లించాల్సిన సొమ్ము చెల్లించడం లేదు. అయిన కూడా తమ సొంత ఖర్చులు బనాయిస్తూ అద్దె భవనాల్లో సేవలు నడుపుతూ,కరెంట్ బిల్లులు చెల్లిస్తూ సిబ్బందికి జీతభత్యాలు అందజేస్తూ సమయపాలన మరచి రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు తమ సేవలు అందిస్తూ వస్తున్నాయి. డాక్టర్ల కఠోర శ్రమతో లక్షలాది రోగులకు జీవం పోస్తూ క్షేమంగా ఇంటికి చేరవేస్తున్నారు. అటువంటి హాస్పిటల్స్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన సొమ్ము చెల్లించకుండా గత పదకొండు నెలలుగా పెండింగ్‌లో పెడుతూ ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం కలిగేలా ప్రభుత్వమే ఆ దిశగా వ్యవహరించడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమవుతుంది.

– ఖమ్మంలో నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు రూ.20కోట్ల మేర నిలిచిన బకాయిలు –

ఖమ్మం నగరం రాష్ట్ర రాజదానికి 2వ ప్రత్యామ్నాయ హాస్పిటల్స్ హబ్‌గా పేరొందింది. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో కిడ్నిసంబంధిత రోగాలు, గుండె,న్యూరో,ఆర్థోపెడిక్,యురాలజీ,జనరల్ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల స్పెషలిస్టుల సేవలకు నిలయంగా ఇక్కడ వైద్యులు తమ సేవలను నిరంతరం ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యాన్ని అందిస్తున్నారు. పదుల సంఖ్యలో ఉన్న రోగాలకు ఇక్కడి వైద్యం అందుబాటులో ఉంది.చేతిలో చిల్లిగవ్వలేని బడుగు,బలహీన ర్గాలకు ఆరోగ్యశ్రీ, తెల్లరేషన్‌కార్డు ద్వారా లక్షలాది రూపాయలు విలువ చేసే శస్త్ర చికిత్సలు అందిస్తున్నారు. ఇక్కడ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి దాదాపు రూ.20కోట్ల మేర చెల్లింపులు చేయాల్సి ఉంది. నెలలు గడుస్తున్నాకూడా రావాల్సిన రీయంబర్స్‌మెంట్ సొమ్ము రాకపోవడంతో ఆరోగ్య శ్రీ సేవలు అందించే పరిస్థితి లేదని, ఇప్పటికే హాస్పిటల్స్ అద్దె బకాయిలు కరెంట్‌బిల్లు, వైద్య సిబ్బంది జీత భత్యాలు సర్జరి సమయంలో అయ్యే మందుల ఖర్చులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నిరకాల ఖర్చులభారం మోయలేనివిగా ఉన్నాయని ఇంతకాలం వేచిచూసిన ప్రయోజనం లేకుండాపోతుందని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాదరణ పొందిన ఇటువంటిసేవలను నమ్ముకొని సంపండ వర్గాలు ధైర్యంతో ఉన్నాయని ఈ సేవలు నిలిచిపోతే అనేక మంది తమ ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు రావచ్చని డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదలకు సన్నాహాలు –

రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదల చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నెట్‌వర్క్ హాస్పిటల్స్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే అన్ని హాస్పిటల్స్‌లో ఈ సేవలు మూతపడే ప్రమాదం లేకపోలేదు. ఖమ్మం జిల్లాలో నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ప్రస్తుతం వందల సంఖ్యలో చికిత్స పొందుతున్నారు. ఆకస్మాత్తుగా ఈ సేవలు నిలిచిపోతే వైద్యానికి వచ్చే రోగులు వారికుటుంబ సభ్యులు డబ్బులు చెల్లించి వైద్యం పొందేపరిస్థితి లేక రోడ్డున పడే దుస్థితి కూడా వస్తుంది. నెట్‌వర్క్ హాస్పిటల్స్ నిర్వహకులు ఇప్పటికే ప్రభుత్వదృష్టికి పలుధపాలు తీసుకువెళ్లారు అయిన కూడా ఫలితం లేకుండా పోయింది. ఆసెంబ్లీ ఎన్నికల సమయంలోనే ఈ సేవలు నిలుపుదల చేయాలని ప్రయత్నం చేసినప్పటికి కుదరలేదు. ఇంకా బకాయిలు చెల్లింపులు రాకపోవడంతో పెనుభారంగా భావించిన హాస్పిటల్స్ ఉద్యమం బాట పట్టే దశలో పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. దీంతో ప్రభుత్వం నుంచి చెల్లింపులు చేయలేక మరింత ఆలస్యం అవుతున్నాయి. ఆరోగ్యశ్రీ ద్వారా చెల్లింపులకు ఎన్నికలకు సంబందం లేనప్పటికి రాష్ట్రఖజానాలో నిధులు నిలువ లేకపోవడం కొంత కొరతగా ఉందనే చెప్పుకోవాలి. ఎన్నికలకోడ్ అడ్డం రావడం కొంత కాలయాపన చేసేందుకు సాకు దొరికింది. కాని చెల్లింపులకు నోటిఫికేషన్‌కు సంబంధం లేదని నెట్‌వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యం వాదిస్తోంది. ఒక్కొక్క హాస్పిటల్స్‌కు దాదాపు 2నుంచి 3కోట్ల రూపాయల మేర రావాల్సిన సొమ్ము రాకపోవడంతో హాస్పిటల్స్ నడపలేక ఆరోగ్య సేవలు నిలిపివేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిరుపేదలకు సంజీవనిగాఉన్న ఆరోగ్యశ్రీ సేవలకు చెడ్డపేరు రాకుండా తగిన చర్యలు చేపట్టి నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు కొంతమేరకు అయిన పెండింగ్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రిజర్వేషన్లు తొలగిస్తే సహించేదే లేదు

**ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు**

**విలేకర్ల సమావేశంలో ఓయూ జేఏసీ చైర్మన్ పూసల రమేష్**

ఖమ్మం ప్రభాతవార్త:

రిజర్వేషన్లు తొలగిం చాలన్న బీజేపి ఆలోచన తక్షణమే విరమించుకోవాలని, బడుగు,బలహీన,సామాజిక వర్గాలకు వెన్నుదన్నుగా ఉన్న రిజర్వేషన్లను బీజేపి మోడీ సర్కార్ తొలగించాలనే యోచన సరైంది కాదని ఓయు జేఏసి,టిఎస్ జేఏసి చైర్మన్ పూసల రమేష్ పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లౌకిక ప్రజాస్వామ్య దేశంలో కల్పించిన రిజర్వేషన్లు కొనసాగాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, నియమాకాలు చేపట్టాలని, దేశ వ్యాప్తంగా రెండుకోట్ల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న మోడీ సర్కార్ ఆ దిశగా పనిచేయలేదని విమర్శించారు.



మతాలతోను కులాల తోను రాజకీయాలు చేయాలనుకోవడం సరైంది కాదని, తెలంగాణను కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని ప్రజలకు కనీస వసతులు కల్పించలేని పరిస్థితిలో కేసీఆర్ పాలన కొనసాగిందని దుయ్యబట్టారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ద్వారా దేశ వ్యాప్తంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాయన్న నమ్మకంతో అట్టడుగు వర్గాలకు ఫలాలు అందుతాయన్న ఆశతో ఖమ్మం లోక్‌సభ స్థానానికి పోటి చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి ఖమ్మం ఓయు జేఏసి, టియస్‌జేఏసి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో డాక్టర్ శ్రీను, మధు, లాల్, విజయ్, ఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

## లో ఓల్టేజీ సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు

**– వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం**

**– కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా జరగాలి**

**– విద్యుత్ ఉద్యోగులు భద్రత సూత్రాలు పాటించాలి**

**– సమీక్షించిన విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేష్**

లక్ష్మీదేవిపల్లి, మే 1 – ప్రభాతవార్త:

విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజీ సమస్యను అధిగమించేందుకు, నాణ్యమైన విద్యుతన సరఫరా కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్‌శాఖ కొత్తగూడెం ఎస్ఈ కే.రమేష్ అన్నారు. బుధవారం స్థానిక భజన మందిర్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షించారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ పట్టణాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలను 30 శాతం మేరకు తగ్గించడం జరిగిందని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు గాను, పట్టణంలోని ప్రగతినగర్ సబ్ స్టేషన్‌లో రూ.65 లక్షల వ్యయంతో 5.0 ఎంవీఏ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా పాల్వంచ పట్టణంలోని ఇందిరానగర్ సబ్ స్టేషన్‌లో రూ.65 లక్షల వ్యయంతో 5.0 ఎంవీఏ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజీ సమస్యను అధిగమించేందుకు , నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం, కొత్తగా 30 విద్యుత్ నియంత్రికలను ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించేందుకు గాను 40 ఏబీ స్విచ్‌లు, విద్యుత్ నియంత్రికల వద్ద, 22 ఏవీ స్విచ్‌లు 11కేవీ లైన్ల వద్ద ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఉద్యోగులు విధి నిర్వహణలో అధికారుల సూచనలు పాటిస్తూ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజలు కూడా విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



# తగ్గని.. ఉష్ణతాపం

**కొత్తగూడెం మున్సిపాలిటీ, – ప్రభాతవార్త:**

"ఆకాశానికి చిల్లు పడిందేమో... సూర్యుడు మనుషులపై కోపంగా ఉన్నాడేమో... అసలు తన వేడిమితో కసి తీర్చుకుంటున్నాడేమో అన్నట్లుగా గత వారం రోజులుగా ఉన్న ఎండలు అందరినీ ఉక్కిరి బిక్కిరి చేసేస్తున్నాయి. సూర్యుడు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాడు... భగభగ మంటు తన ఉగ్ర రూపాన్ని దాలుస్తున్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉక్కపోతతో జనం అల్లాడి పోతున్నారు.. ఉదయం ఏడు గంటలకే సూర్యుడు మండిపోతు తన వేడిని వెళ్లగక్కుతున్నాడు... మనుషులపైన సూర్యుడికి కోపం వచ్చిందో ఏమో కానీ కనెర్ర చేసి అందరినీ ఎండవేడిమితో అల్లాడిస్తున్నాడంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు.." గత వారం రోజులుగా 40 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో సింగరేణి ప్రాంత వాసులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కోసం చెట్ల నీడను ఆశ్రయించినా కానీ మధ్యాహ్నం సమయంలో గాలివీచక నానా అవస్థలు పడుతున్నారు. ఏసీలు, కూలర్లు వినియోగిస్తున్నా కానీ ఎండ వేడిమితో అవి కూడా వేడి గాలులు ఇస్తున్నాయంటూ జనం చెప్తున్నారు. సూర్యుడు ఉగ్రరూపం దాల్చడంతో చిన్నపిల్లలు, వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ వారం రోజులుగా సుమారు 44 డిగ్రీలకు మించి ఎండలు ఉండటంతో జనం చెట్ల నీడను ఆశ్రయిస్తున్నారు. ఎండ వేడిమికి జనం బయటికి వచ్చేందుకు జంకడంతో మధ్యాహ్నం సమయంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి.

**– 44 డిగ్రీలకు చేరిన ఎండలు...**

ఈ వారం రోజులుగా ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగిపోవడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం ఏడు గంటల నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపడంతో జనం అల్లాడి పోతున్నారు. అడ్డామీద కూలీలు సైతం ఉదయం ఏడు గంటలకల్లా పనులకు వెళ్లిపోయి 11 గంటల వరకు పనులు చేసి తర్వాత విరామం తీసుకుంటున్నామని, మరలా మధ్యాహ్నం 3 గంటల నుంచి పనులు మొదలు పెడుతున్నామని, చేసేదేమీ లేక ఎండను సైతం లెక్కచేయకుండా పనులకు రావాల్సి వస్తోందని చెప్తున్నారు. దీంతోపాటు గ్రామాల్లో ఉపాధిహామీ పనులకు వెళ్లే కూలీలు సైతం ఉదయం ఆరు గంటలకే పనులకు వెళ్లి 8 గంటల వరకు పనులు చేసుకునే చెట్టు నీడను ఆశ్రయిస్తున్నారు. ఉదయం 11 గంటల వరకు పనులు చేయాలని ఆదేశించడంతో చేసేదేమీ లేక చెట్టునీడన సేదతీరి ఎండలో ఇళ్లకు చేరుకోవాల్సి వస్తోందని కూలీలు వాపోతున్నారు.

**– జిల్లాలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలా ఉన్నాయి...**

అశ్వాపురంలో 44.7 డిగ్రీలు, బయ్యారంలో 44.5 డిగ్రీలు, సుజాతనగర్‌లో 44.4 డిగ్రీలు, చుంచుపల్లిలో 44.3 డిగ్రీలు, కొత్తగూడెంలో 44.0 డిగ్రీలు, చాతకొండలో 43.8 డిగ్రీలు, సీతారాంపురంలో 43.7 డిగ్రీలు, పాల్వంచ యానంబైలులో 43.6 డిగ్రీలు, భద్రాచలంలో 43.6 డిగ్రీలు, కరకగూడెంలో 43.6 డిగ్రీలు, జూలూరుపాడులో 43.5 డిగ్రీలు, దుమ్ముగూడెంలో 43.5 డిగ్రీలు, మణుగూరులో 43.5 డిగ్రీలు, లక్ష్మీదేవిపల్లిలో 43.5 డిగ్రీలు, చర్లలో 43.4 డిగ్రీలు, చండ్రుగొండలో 43.4 డిగ్రీలు, ఆళ్లపల్లిలో 43.1 డిగ్రీలు, గుండాలలో 42.8 డిగ్రీలు, ఇల్లెందులో 42.1 డిగ్రీలు, ములకలపల్లిలో 41.5 డిగ్రీలు, టేకులపల్లిలో 41.2 డిగ్రీలు, బూర్గంపాడులో 41.2 డిగ్రీలు, అన్నపురెడ్డిపల్లిలో 41.1 డిగ్రీలు, అశ్వారావుపేటలో 40.9 డిగ్రీలు, దమ్మపేటలో 40.7 డిగ్రీలు నమోదయ్యాయి.



**– నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు**

వేసవి ఎండలు ప్రారంభం నుంచి మరీ విపరీతంగా ఉండటంతో ప్రజలు బయటికి వచ్చేందుకు జంకుతున్నారు. అత్యవసరం అయితే, మరీ తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రం ప్రజలు బయటికి వస్తున్నాయి. ఉదయం 11 గంటల వరకు మాత్రమే ప్రజలు నిత్యావసరాలు, ఇతరత్రా పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చి వెంటనే తిరిగి వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు ఉపశమనం కోసం శీతల పానీయాలు, కొబ్బరినీళ్లను తాగుతున్నారు. గత వారం రోజులుగా 40 నుంచి 44 డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు నమోదు కావడం, అసలే సింగరేణి బొగ్గుగనుల ప్రాంతం కావడంతో ఎండలు మరింత సుర్రుమంటున్నాయి. రోహిణికి ముందే ఇలా ఉంటే ఇంకా రోహిణి కార్తెలో ఎండలు ఏ విధంగా ఉంటాయోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

**– జాగ్రత్తలు తప్పనిసరి...**

ప్రస్తుతం ఎండలు మండిపోతుంటే ప్రజలు ఎండదెబ్బ తగలకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెప్తున్నారు. చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితిలా ఉంటే మాత్రం అది ఖచ్చితంగా ఎండదెబ్బ తగిలినట్లే అని వైద్యులు నిర్ధారిస్తున్నారు. ఆ సమయంలో ప్రజలు నీళ్లు, నిమ్మరసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ, ద్రవ పదర్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం, తేలికైన కాటన్ దుస్తులు ధరించాలని, రోజూ కనీసం 15 గ్లాసుల నీళ్లు తాగాలని, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలంటున్నారు. శుభ్రంగా రెండు పూటలు స్నానం చేయాలి, భోజనం మితంగా చేయాలి, ఎండ వేళ ఇంటి పట్టునే ఉండాలి, బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లాంటివి తీసుకొని వెళ్లండి, ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలి, ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలి.

ఎండలో చేయకూడనివి... మండు వేసవిలో, తీవ్ర ఉష్ణోగ్రతల సమయంలో ఎక్కువగా తిరగకూడదు. సూర్య కిరణాలను, వేడిగాలికి గురికారాదు. రోడ్ల మీద చల్లని, రంగు పానీయాలు తాగరాదు. రోడ్ల మీద అమ్మే కలుషిత ఆహారం తినరాదు. మాంసాహారం తగ్గించాలి, మద్యం సేవించరాదు. ఎండ వేళల్లో శరీరంపై భారం పడుశ్రమ గల పనులు చేయరాదు. నలుపు దుస్తులు ముదురు రంగు ఉన్న దుస్తులు ధరించకూడదు.

ప్రథమ చికిత్స... వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలి. చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చేస్తుండాలి. ఫ్యాన్ గాలి, చల్లని గాలి తగిలేలా ఉంచాలి. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూకోజ్ ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణం తాగించవచ్చు. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు తాగించకూడదు. వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

**44 డిగ్రీలు దాటిన ఎండలు**

**– అల్లాడిపోతున్న జనం**

**– వారం రోజుల నుంచి మరింతగా పెరిగిన ఎండ వేడిమి**



# జిల్లాలో 'పది'లో పెరిగిన ఉత్తీర్ణత శాతం

**– గత ఏడాదితో పోల్చుకుంటే 11.86 శాతం ఎక్కువే**

**– పదో తరగతి ఫలితాలపై కలెక్టర్ ప్రత్యేక అభినందనలు**

**– అందరి సమిష్టి కృషితోనే మంచి ఫలితాలు...**

**– వచ్చే విద్యాసంవత్సరంలో వందశాతం సాధించేందుకు కృషి**

**– ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు**

**– ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన డీఈవో**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

"కృషి... పట్టుదల... దాన్ని సాధించాలనే తపన... అందుకు కావాల్సిన కార్యాచరణ ప్రణాళికా... సమయానుకూలంగా సిలబస్ పూర్తి చేయడం... తరగతి గదిలో ముందు వరుసలో ఉన్న వారి నుంచి చివరి బెంచీలో కూర్చున్న వారికి కూడా ఆ రోజు పాఠాలు అర్థమయ్యేలా చెప్పండి... చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపండి... క్లాస్‌లో అలాంటి విద్యార్థులను గుర్తించి వారిని ఉపాధ్యాయులే దత్తత తీసుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టించి వారు చదువులో మంచిగా రాణించేలా చూడటం... వారానికి, 15రోజులకు ఒకసారి వారికి టెస్టులు నిర్వహించడం... ప్రతీరోజు తరగతులకు హాజరయ్యేలా చూడటం... ఉదయం, సాయంత్రం వేళల్లో తల్లిదండ్రులకు కాల్ చేసి పిల్లలు చదువుతున్నారా లేదా, వారి అలవాట్లు ఎలా ఉన్నాయని తెలుసుకోవడం... ప్రత్యేకంగా క్లాస్‌కు ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఏ రోజు లెసన్ ఆ రోజు అందులో ఉంచడం... హోం వర్కులు, ప్రాజెక్టు వర్కులు ఇచ్చి వారితో దగ్గరుండి చేయించడం... ఒక ఉపాధ్యాయుడిలా కాకుండా ఒక స్నేహితుడిగా పక్కన కూర్చొని వివరించడం... ఎన్ని సార్లు అడిగినా విసుగు చెందకుండా ఎంతో ఓపికతో అర్థమయ్యేలా చెప్పడం... పిల్లలకు పాఠాలు చెప్పడానికి ముందు వారే ఆ పాఠాలు నేర్చుకొని ఒకటికి రెండు సార్లు దానిని అర్థం చేసుకొని ఆ తర్వాత బోధించడం... నిరంతర విద్యార్థిగా ఉన్న ఉపాధ్యాయుడు... ఇలా అన్ని రకాలుగా జాగ్రత్తలు, సూచనలు, ప్రణాళికలు పాటిస్తే.. ఫలితాలు మెరుగుపడాయని నిరూపించారు

జిల్లాలో పదో తరగతి ఫలితాలు గత ఏడాది కంటే ఈసారి మెరుగుపడ్డాయి. గత ఏడాదితో పోల్చుకుంటే 11.86 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రస్థాయిలో గత ఏడాది 29వ స్థానంలో ఉంటే ఈ ఏడాది 26వ స్థానంలో నిలిచింది. డీఈవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరచారి సూచనలు, సలహాలు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరినీ సమన్వయ పరుస్తూ ఎప్పటికప్పుడు వారితో జూమ్ మీటింగ్‌లు నిర్వహిస్తూ వారిని సన్నద్ధం చేశారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని తెలుసుకుంటూ వారికి ఏయే సూచనలు, ఎలాంటి సలహాలు ఇవ్వాలి, వెనాటి వేషన్ తరగతులు నిర్వహించడం ఇలా అన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. తాము రాసే సమాధానాలకు ఎన్ని మార్కులు వస్తాయనే విషయాలు కూడా విద్యార్థులే చెప్పేస్తున్నారంటే వారిని అంతలా తీర్చిదిద్దారని చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల కూడా పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు.

**– గత ఏడాదితో పోల్చుకుంటే 11.86 శాతం ఎక్కువే**

గత ఏడాది సాధించిన ఫలితాలతో పోల్చుకుంటే ఈ ఏడాది 11.86 శాతం ఎక్కువే ఉత్తీర్ణత సాధించారు. జిల్లాస్థాయి అధికారులు, డీఈవో, ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, తల్లిదండ్రులు ఇలా అందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని చెప్పక తప్పదు. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా కానీ మంచి ఫలితాలు వచ్చేవి కావనేది సత్యం. పదవ తరగతి పరీక్ష ఫలితాలను మంగళవారం బోర్డు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫలితాల జాబితాలో మన జిల్లా 26వ స్థానంలో నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 12,294 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 5875 మంది బాలురు, 6419 మంది బాలికలు ఉన్నారు. 5181 మంది బాలురు ఉత్తీర్ణత సాధించి 88.19 శాతంగా ఉండగా బాలికలు 5931 మంది ఉత్తీర్ణత సాధించి 92.40 శాతం ఉన్నారు. బాలురు కంటే బాలికలు 4.21 శాతం ఎక్కువ ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 78.53 శాతం ఉతీనతర్ణత ఉండగా ఈ ఏడాది 90.39 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 26వ స్థానంలో నిలిచారు. గ తేడాది కంటే 11.86 శాతం అధిక ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 87 పాఠశాలలు వందశాతం ఉతీనతర్ణత సాధించగా అందులో ప్రైవేట్ పాఠశాలలు 35, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు 52 ఉన్నాయి. అదే విధంగా 10 జీపీఏ 70 మంది విద్యార్థులు సాధించగా వారిలో 68 మంది ప్రైవేట్ విద్యార్థులు, ఇద్దరు ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల విద్యార్థుళు ఉన్నారు. జీరోశాతం ఒక్క పాఠశాల అదికూడా ప్రైవేట్ పాఠశాల.

**– వచ్చే విద్యాసంవత్సరంలో వందశాతం సాధించేందుకు కృషి: డీఈవో వెంకటేశ్వరచారి**



ఇదే స్ఫూర్తితో ముందుకు సాగు తాం. వచ్చే ఏడాది పదోతరగతి ఫ లితాల్లో నూ రుశాతం ఫలి తాలు సా ధించేందుకు మరింత పట్టుదలతో కృషి చేస్తాం. అనుకున్న దానికంటే మంచి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉంది. పదవ తరగతి ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు మే 16వ తేదీ వరకు ఎలాంటి అపరాద రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించుకునేందుకు అవకాశం కల్పించారు. రీ కౌంటింగ్,రీ వెరిఫికేషన్ కోసం విద్యార్థులు మే 15వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఫీజు చెల్లించుకునేందుకు అవకాశం ఉందని, ఫెయిల్ అయిన వారి కోసం కలెక్టర్ సూచనలతో ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించడం జరిగిందని, ఇందుకు సహకరించిన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులకు, ఉత్తీర్ణులైన విద్యార్థులకు డీఈవో ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లాలోని ఆళ్లపల్లి, కరకగూడెం మండలాలు వందశాతం ఉత్తీర్ణత సాధించగా, బూర్గంపాడు మండలం 78 శాతంతో చివరిస్థానంలో నిలిచారు. ఎవరు అధైర్యపడొద్దు. మరలా పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. సద్వి నియోగం చేసుకోవాలి. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.




## బానిస బతుకులకు చరమగీతం

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి**

**-మణుగూరులో ఘనంగా మేడే ఉత్సవాలు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 1 :



బానిస బతుకులకు చరమగీతం పాడిన రోజే మేడే అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి అన్నారు. ఆయన బుధవారం మేడే ఉత్సవాల్లో భాగంగా పలు చోట్ల జెండాలు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని లేకుండా కార్మికుల హక్కులకు మనుగడ ఉండదన్నారు. రానున్న ఎన్నికల్లో కార్మికులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, దుర్గ్యాల సుధాకర్, జంగం మోహన్‌రావు, భిక్షం, జీవీ, సీతారాములు, రామారావు, రమేష్, సర్వర్, వీరయ్య, నాయుడు, వీరమల్లు, లింగస్వామి, రాజబాబు, కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరులో ఘనంగా మేడే ఉత్సవాలు :** మణుగూరు మండలంలో మేడే ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలో పలు చోట్ల సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ తదితర యూనియన్లు మేడే వేడుకలు నిర్వహించారు. ఆయా పార్టీల, యూనియన్ల కార్యాలయాల వద్ద మేడే జెండాలు ఎగురవేశారు. మణుగూరు ఏరియాలో, బీటీపీఎస్ నందు పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా పార్టీల, అనుబంధ యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బలరామ్‌నాయక్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలి

అశ్వాపురం,మే01,ప్రభాతవార్త.

మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి బలరామ్‌నాయక్‌ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు అఖిలపక్ష నాయకులు కృషిచేయాలని కోరారు. నేడు దోసపాటి కళ్యాణమండపంలో జరిగే అఖిలపక్ష సమావేశానికి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య ఎంపీ అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ టిడిపి మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాష్ సీపీఎం మండల నాయకులు మండెపూడి సాంబశివరావు టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్‌బాబు బట్టా సత్యనారాయణ మట్టా భద్రారెడ్డి లంకెమల్ల కొండలరావు చెంచల రాము రాయపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

**-ఖచ్చితంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలి**

**-ఎన్నికల నిర్వహణ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పినపాక ఏఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 1 :

సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని, పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని పినపాక నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల నిర్వహణ అధికారుల విధులపై చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీవో, ఏపీవో ఒక టీమ్‌ల పూర్తి అవగాహనతో పని చేయాలన్నారు. పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఎన్నికల అధికారులు, బ్యాలెట్ యూనిట్, ఏజెంట్ల



సీటింగ్ నమూన మేరకు చేపట్టాలన్నారు. పోలింగ్ యంత్రాల్లో సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదరైనప్పుడు చెపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు 1,2,3లు ఎన్నికల సందర్భంలో ఏ ఏ విధులు నిర్వహించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఎవరిని అనుమతించాలని, క్యూ నిర్వహణ ఎలా చేపట్టాలి, ఓటర్ల గుర్తింపు, ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్ట బద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన పీవో హ్యాండ్ బుక్ పూర్తిగా చదివి ఏ సమయంలో ఏం చేయాలి తూచ తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక, అశ్వాపురం, గుండాల తహసీల్దార్లు రాఘవరెడ్డి, సత్యనారాయణ, స్వర్ణ, ఇమానియల్, మాస్టర్ ట్రైనీలు, పీవో, ఏపీవో, అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

**అధికారులకు పోలింగ్ విధులపై అవగాహన** :మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల విధులు, బాధ్యతలపై పోలింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ నిర్వహించారు. మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలో ఓటు హక్కు ఉన్న పోలింగ్ సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికేట్లు అందజేస్తున్నట్లు దీంతో ఆయా సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయనున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా మేడే వేడుకలు

అశ్వాపురం,మే01,ప్రభాతవార్త



మండలంలో మేడే వేడుకలను బుధవారం సీపీఐ ఏఐటీయూసీ టీజేఎస్ న్యూడెమొక్రసీ భవన నిర్మాణ కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా జీవితమని, 8గంటల పనిదినాలకై 1886,మే1న చికాగోలో కదంతొక్కిన కార్మికసంఘాలపై పెట్టుబడిదారులు వారి గుండాలు పోలీసులు జరిపిన కాల్పులలో చనిపోయిన కార్మికుల రక్తంతో తడిసి ఎగిరిన జెండానే మేడే గుర్తింపు పొందిందన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రజాస్వామ్యపాలన అంతమై పెట్టుబడిదారి విధానం కొనసాగుతుందని కార్మికవర్గాలు పోరాడి సాధించుకున్న 44చట్టాలలో 29చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కోడ్‌లను తెచ్చిందన్నారు. పెన్షన్ చట్టాలను అమలుచేయాలని, హమాలీ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సమగ్ర చట్టాలను అమలుచేయాలని కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు మండల కార్యదర్శి అనంతనేని సురేష్ భవన నిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్ మండల అధ్యక్షులు మేలపుర సురేందర్‌రెడ్డి టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్ న్యూడెమొక్రసీ నాయకులు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక కర్షకులారా ఏకం అవుదాం

**-ఘనంగా మేడే వేడుకలు**

**-టీపీజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మేడే దినోత్సవం సందర్భంగా సీపీయం అనుబంధం టీపీసీఎస్, సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో జరిగిన మేడే వేడుకలలో టీపీజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.పద్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ ... ప్రపంచ కార్మికులారా, కర్షకులారా ఏకంకండి అని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ కార్మికుల, కర్షకుల కష్టాన్ని దోచుకుంటుందని వారు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, కమలాదేవి, నరేష్, ప్రకాష్, మీనాక్షి, రమణ, రాంబాబు, బేగ్, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మీ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి

**మణుగూరు గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 1 :

ఓటు వేసే అవకాశాన్ని ఎప్పటికీ కోల్పోకండని, మీ ఓటు హక్కు ఎల్లపుడు వినియోగించుకోవాలని మణుగూరు గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల(బాలుర) ప్రిన్సిపాల్ స్వప్నకుమారి అన్నారు. ఆమె బుధవారం అశ్వాపురం మండలం మిట్టగూడెంలోని మణుగూరు గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటు




అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నూతన సమాజం నిర్మాణం గురించి, ఓటు వేసే అవకాశాన్ని ఎప్పటికీ కోల్పోవద్దని, ఇది మన దేశానికి చేసే సహకారం అని అన్నారు. బలమైన దేశాన్ని సృష్టించేందుకు మీ ఓటు హక్కు ఎల్లప్పుడు వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు అవగాహన కార్యక్రమాన్ని, అవగాహన ర్యాలీ, మానవ హారం నిర్వహించడం జరిగిందన్నారు. తొలుత విద్యార్థులు ఓటు ముద్దు నోటు వద్దు ఓటు హక్కు మనందరి బాధ్యత అని, నవ సమాజం నిర్మిద్దాం ఓటు హక్కు వినియోగిద్దాం అంటూ ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. విద్యార్థులు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కేర్ టేకర్, అధ్యాపకులు, శేఖర్, మనీషా, బాలాజీ, రమాదేవి, అజ్మీర సురేష్ పాల్గొన్నారు.

# మే డే పోరాట హక్కులు,చట్టాలను కాపాడుకుందాం: మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

**ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త1:** కార్మిక,హక్కులు,చట్టాల పని గంటలు ఇతర హక్కుల సాధన కోసం ఆనాటి కమ్యూనిస్టు యోధులు,కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న వీటినినేటి పాలకులు కాలరాస్తున్నరని వీటిని కాపాడుకునేందుకు మరో పోరాటం చేయాల్సి వస్తదేమో అని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. బుధవారం138వ మేడే సందర్భంగ వారి పార్టీ





కార్యాలయంలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో పాల్గొన్న అయన జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగ మాట్లాడుతూ,మేడే ఉద్యమ ఫలితాలు ఆనాటి కార్మికులు చూపిన పోరాట ప్రతిమను తెలియజేశారు.ఆనాటి నాయకుల పోరాట స్ఫూర్తిని నేటితరం నాయకులు ఏవిధంగాఆచారించాల్లో తెలియజేశారు.ఇదిఇలా ఉండగ ఎస్టీ అనుబంధ ఇఫ్టూ కార్మిక సంఘం అధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రామ్మోహన్ టైల్స్ ఫ్యాక్టరీ సింగరేణి, రైల్వే కాంట్రాక్టు ఏరియాలతో పాటు వివిధ ప్రధాన సెంటర్లలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ బోస్,వెంకన్న,రఫి, భూలక్ష్మి,వెంకన్న, రఘు,పద్మ, భారతి, జే.సీతారామయ్య,



సారంగపాణి, శ్రీను,రవి రమేష్,తుపాకుల నాగేశ్వరరావు ,సంగయ్య, రాధాకృష్ణ, సాంబా,గణేష్,రాజమ్మ,రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులను నిలదీసే బలమైన గొంతుక మేడే

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** పేదల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకూ పాలకులను నిలదీసే బలమైన గొంతుకే ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి కె.నజీర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య అన్నారు. బుధవారం మేడే వేడుకలను పార్టీ కార్యాలయం, సింగరేణి వివిధ గనులు, విభాగాలపై, పార్టీ అనుబంధ యూనియన్ అడ్డాలపై జెండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే విశిష్టతను వివరించారు. ప్రతి ఒక్కరూ మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చికాగో అమరవీరుల త్యాగాలను మరువద్దని పోరాడి సాధించుకున్న హక్కుల పరిరక్షణకు అనునిత్యం పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో దాసరి రాజారామ్, గడదాసు నాగేశ్వర్‌రావు, అప్పారావు, ఠాగూర్, అక్కమ్మ, సుందర్, ఐలయ్య, సంజీవచారి, నూనె శ్రీనివాస్, అనిత, కుమ్మరి రవిందర్, రామ్మూర్తి, బి.శ్రీనివాస్, హుస్సేన్, గణపతి, బొల్లి కొమరయ్య, మోజేశ్, సూరిబాబు, గాలిబ్ సాహెబ్, తిరుపతి, చాంద్‌పాషా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం, సిఐటియూ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లెందు మండల వ్యాప్తంగా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడేను పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో, సిఐటియూ అనుబంధ కార్మిక సంఘాల అడ్డావద్ద మేడే జెండాలను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో నాయకులు అబ్దుల్ నబీ, ఈసం వెంకటమ్మ మాట్లాడుతూ 1886లో కార్మికులు 8గంటల పనిదినం కోసం పోరాడారని వారి పోరాటాలు ప్రాణాలను అర్పించి సాధించుకున్న 44 చట్టాలను మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కి 4లేబర్‌కోడ్‌లు ఏర్పాటు చేసిందని అన్నారు. మోదీ ప్రభుత్వానికి మేడే స్ఫూర్తితో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పి గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలేటి కిరణ్, మన్యం మోహన్‌రావు, కూకట్ల శంకర్, సుల్తానా, మరియ, ఆలేటి సంధ్య, ఖాదర్, లక్ష్మి వెంకటేశ్వర్లు, నాగరాజు, మహమూద్, అబ్బాస్, ప్రేమ్‌సింగ్, రాజ్‌కుమార్, వాసం రాము, సర్వన్‌కుమార్, ధారావత్ రాందాస్, వీరభద్రం, శ్రీనివాస్, బోస్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో ఘనంగా మేడే వేడుకలు

**గుండాల, ప్రభాతవార్త:** గుండాల మండల వ్యాప్తంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఇఫ్టూ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం 138వ మేడే వేడుకలను పురస్కరించుకుని మండలంలోని గుండాల, కాచనపల్లి, చెట్టుపల్లి తదితర గ్రామాల్లో నాయకులు మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చికాగో నగరంలో 18 గంటల పనిదినానికి వ్యతిరేకంగా పోరాడి అనేక మంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని



ఫలితంగా 8గంటల పనిదినాన్ని సాధించుకున్నామని అన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నేడు మోదీ ప్రభుత్వ కాలరాస్తుందని వచ్చే ఎన్నికల్లో మతతత్వ మోదీ ప్రభుత్వానికి కార్మికవర్గం బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం,



గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు, ఆరెం నరేశ్, రవి, కృష్ణన్న, పెంటన్న, రంగన్న, లాలయ్య, ఉపేందర్, శేఖర్, రమేశ్, చిరంజీవి, వాపాకుల లాలయ్య, చందు, కిరణ్, రవి, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియూ ఆధ్వర్యంలో 138వ మేడే వేడుకలను స్థానిక సిఐటియూ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సిఐటియూ అనుబంధ వివిధ కార్మిక సంఘాలు ఈ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సిఐటియూ కమిటీ జిల్లా సభ్యులు వజ్జ సుశీల, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు తొలెం మల్లయ్యలు మాట్లాడుతూ కార్మికుల చట్టాలను నరేంద్రమోదీ కాలరాస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు భాజపా ప్రభుత్వాన్ని గద్దెదించడమే అజెండాగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూలమ్మ, కళావతి, కౌసల్య, సరోజ, లక్ష్మి, నజ్మా, పి.లక్ష్మి, ఆసంబయ్య, కాంతారావు, బాలన్న, జోగమ్మ పాల్గొన్నారు.

మోదీ ఫాసిస్టు సిద్ధాంతాలను 138వ మేడే వేడుకల స్ఫూర్తితో తిప్పికొట్టాలని ఇఫ్టూ, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్(ప్రజాపంథ)నాయకులు అన్నారు. బుధవారం మేడే వేడుకలను పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో మేడే జెండాలను ఎగురవేశారు. నాయకులు



వాంకుడోత్ అజయ్ అధ్యక్షతన జరిగిన సభలో ఇఫ్టూ జిల్లా నాయకులు కొమరం శాంతయ్య, రమేశ్; నునావత్ శంకర్, జాటోత్ బాలు, సుధాకర్, బొర్ర వెంకన్న, లక్ష్మయ్య, యనగంటి గణష్ మడకం లాలయ్య, కల్తీ సుదర్శన్, సనప కుమార్, సురేశ్, కృష్ణ; మోకాళ్ల ఆజాద్, పూనెం లక్ష్మన్నలు వివిధ గ్రామాలు, సెంటర్లలో మేడే జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మేడే విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కార్మికవర్గ పోరాటాల ద్వారానే హక్కుల సాధన



**రుద్రంపూర్, మే 1 - ప్రభాతవార్త:** కార్మిక వర్గ పోరాటాల ద్వారానే హక్కుల సాధన జరుగుతుందని జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మేడే సందర్భంగా ఏరియా స్టోర్స్‌లో 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏరియా పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్, సీనియర్ నాయకులు సాంబమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 20 మంది డీఎల్ఆర్ కార్మికులు యూనియన్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్‌రావు, వీరస్వామి, సందెబోయిన శ్రీనివాస్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## బిక్షపతి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం



**రుద్రంపూర్, మే 1 - ప్రభాతవార్త:** రుద్రంపూర్, గౌతంపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి అఖండ మెజార్టీతో గెలిపించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, ఆధార్ కొమరయ్య, జిదుల రాజేశ్వరరావు, విజయ్, చిన్ని, ఏలియా, నరేందర్‌లు పాల్గొన్నారు.

## మేడేతోనే కార్మికుల జీవితాల్లో వెలుగులు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** మేడేతోనే కార్మికుల జీవితాల్లో కొత్తవెలుగులు నిండినంట్లైందని ఇల్లెందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి అన్నారు. బుధవారం మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని కోర్టు ఆవరణలో ఇల్లెందు న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు ను ఏర్పాటు చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ మేడే ఒక చారిత్రాత్మక కార్మిక దినోత్సవం అని పేర్కొన్నారు. కార్మికుల పోరాటం కార్మికుల ఐక్యతను మేడే సూచిస్తుందని తెలిపారు. భారత దేశంలో 1923లో మొదటి సారిగా మేడేను ప్రారంభించడం జరిగిందని అప్పటి నుంచే కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైందని పేర్కొన్నారు. కార్మికుల పోరాటాల ఫలితంగానే వారంలో 48గంటల పని, వారంలో ఒక రోజు సెలవు, కనీస వేతం, మహిళా ఉద్యోగులకు సైతం సమాన వేతనం వంటివి కార్మికుల పోరాటాల వల్లే సాధించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది తుమ్మలపల్లి ప్రభాకర్, జూనియర్ న్యాయవాదులు మారే మురళీకృష్ణ, పి.ధనుంజయ్‌రావు, మూడ్ వినోద్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా మీద మోడి ప్రత్యేక దృష్టి: బీజేపి అభ్యర్థి తాండ్ర

*కల్లూరు, మే 1, ప్రభాతవార్త*

తెలంగాణాలో గత పదేళ్ళుగా నిర్లక్ష్యానికి ఉరైన ఖమ్మం జిల్లా మీద ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని, వారి ద్వారా ఇక్కడి అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఈ గడ్డ బిడ్డగా కృషిచేస్తానని ఖమ్మం పార్లమెంట్ బిజేపి అభ్యర్థి తాండ్ర వినోదరావు అన్నారు. కల్లూరులో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతూ ప్రజా దీవెనల కోసం ప్రధాని మోడి ఖమ్మం వస్తారని, యావత్ దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందన్నారు. మాదిగలకు, మాదిగ ఉపకులాలకు న్యాయం



చేసేందుకు వర్గీకరణకు మద్దతు ఇచ్చామని, మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు భారీ సంఖ్యలో రోడ్ షోలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎంఆర్‌పిఎస్ పోరాటం 30 సంవత్సరాలుగా జరుగుతుందని, మాదిగ ఉప కులాలకు న్యాయం చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ మాదిగ, డివి మాదిగ, కంచపోగు సురేష్, గుండపనేని అనిల్, మల్లాది బసవయ్య, చిన్న పుల్లారావు, కృష్ణ, వేల్పుల యశోదరావు, పసుపులేటి సుబ్బారావు, వెంకట



రామయ్య, కురివెళ్ళ కృష్ణమచారి, నీలం అంజయ్య, వి. కిషోర్, వంగల శ్రీను, అబ్బూరి శ్రీనివాసరావు, మాదుగుల చిన్న కృష్ణ, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నార.

# ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ కాంగ్రెస్‌కు మద్దతు

*కొణిజర్ల, మే01,ప్రభాతవార్త:*

త్వరలో జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్ల మద్దతు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించామని ఆ సంఘం అధ్యక్షులు చల్లా వెంకన్న, కార్యదర్శి దేవర నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 138వ మేడే ఉత్సవాన్ని కార్యక్రమాన్ని



బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక మండల కేంద్రంలో గల యూనియన్ కార్యాలయం వదనద కార్మిక జెండాను ఎగరవేసి



ఎలక్ట్రికల్ వర్కర్ల ఐక్యతను చాటుతూ నినాదాలు ఇచ్చి తమ హక్కుల సాధనకై అమరుల స్ఫూర్తిని స్మరిసూనత వారికి నివాళులు అర్పించారు. అనంతరం మండల కమిటీ సమావేశాన్ని మాజీ అధ్యక్షులు సమక్షంలో నిర్వహించిన సమావేశంలో చల్లా వెంకన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎలక్ట్రికల్ పనిని నమ్ముకొని జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వమే భీమా పాలసి ఏర్పాటు చేయాలని, వృత్తిలో చనిపోయిన ప్రతి కార్మికుడికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన కార్మికునికి ఆసరా పెన్షన్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మా సమస్యలపై ఎన్నోసార్లు విన్నవించినా నాటి పాలకులు ఎవ్వరు పట్టించుకోలేదని మా న్యాయమైన డిమాండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందన్న నమ్మకంతో ఆ పార్టీకి మండలంలో పనిచేస్తున్న సుమారు 300



మంది కార్మికులు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ వేడుకల్లో సీనియర్ కార్మికులు రొంటే సాంబయ్య, ఘని, ఉపేందర్, వీరన్న, కొండలరావు, సుమన్, నాగేశ్వరరావు, కోటి, భాస్కర్, చారి పాల్గొన్నారు.

# పవన్‌కృష్ణ మృతి తీరని లోటు



*కామేపల్లి, మే 1 ప్రభాతవార్త :*

పండితాపురం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు కుమారుడు డాక్టర్ మద్దినేని పవన్‌కృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందటం బాధాకరమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి,డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్, రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ పవన్‌కృష్ణ మృతదేహంపై పూలమాలు ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పవన్‌కృష్ణ మృతి తీరనిలోటని పేర్కొన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, షేక్ ఫత్తే మహమ్మద్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, వడ్డే నారాయణరావు, రాయలనాగేశ్వరావు, నరేందర్, ఎల్లమద్ది నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు బానోత్ నర్సింహానాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబటిపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, దొడ్ల వేణు, డి.అనురాధ, నాగండ్ల జగ్గయ్య, గోపి, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, గ్రామ స్తులు, రాజకీయ పక్షాల నాయకులు పవన్‌కృష్ణకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులు, బంధువులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంత్యక్రియలు నిర్వహించారు.

## టన్ను పామాయిల్ ధర రూ.14,229లు



*అశ్వారావుపేట రూరల్, మే 1 ప్రభాతవార్త:*

ఏప్రిల్ నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.14,229లు ప్రకటిస్తూ ఆయిల్‌ఫెడ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల ధరను పోల్చుకుంటే ఏప్రిల్ నెలకు గాను రూ.55లు స్వల్పంగా పెరిగింది. మార్చి నెలలకు గాను 14,174లు ఉండగా ప్రస్తుతం స్వల్పంగా టన్ను ధర పెరిగినట్లు అధికారులు తెలిపారు.

## పోలీసుల ఫ్లాగ్ మార్చ్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఓటర్ల రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టణ సీఐ సంజీవరావు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని బుధవారం పట్టణంలోని ప్రధాన కూడళ్ళల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. సీఐ సంజీవరావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల సమ యంలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ప్రజలకు పూర్తి భద్రతను కల్పిస్తామని, సామాన్య ప్రజానీ కానికి ఎలాంటి ఇబ్బందులు కలిగించినా తమకు తెలియజేయాలని అన్నారు. ఈ కవాతులో ఎస్సైలు విజయలక్ష్మి, పీ.వీ.ఎన్.రావు, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ప్రజాపంథా ఆధ్వర్యంలో మేడే వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, మే 1 ప్రభాతవార్త:*

138వ మేడే వేడుకలను సిపిఐఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాపంథా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్యలు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు, పెట్టుబడి దార విధానానికి వ్యతిరేకంగా, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా 8గంటల పనిదినాలకై ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు వారి హక్కుల కోసం 1886లో చికాగో నగరంలో హక్కుల కోసం పోరాడారని అన్నారు. మన దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులను తరిగి బానిసత్వంలోకి తీసుకువచ్చే పరిస్థితి తెస్తుందని అన్నారు. మతం పేరుతో మంటలు రేపుతున్న బిజెపికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, కుంజా అర్జున్, కంగాల గోవింద్, కన్నారావు, వంగారావు, దుర్గారావు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టేబుల్‌టెన్నీస్‌లో వ్యవసాయ కళాశాల విద్యార్థుల ప్రతిభ



*అశ్వారావుపేట రూరల్, మే 1 ప్రభాతవార్త:*

ఖమ్మం కేంద్రంగా జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్‌టెన్నీస్ పోటీల్లో స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో డబుల్స్ విభాగంలో ద్వితియ స్థానం, సింగిల్స్ విభాగంలో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ విభాగంలో అమృతవర్ష, యమున, హలోవత్ చినా న్రి ద్వితియ, తృతీయ స్థానాలు కైవసం చేసుకోగా, పురుషుల విభాగంలో డబుల్ స్లలో అబ్రహం, చంద్రశేఖర్‌లు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మధుసూధన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రెహ్మాన్ పాల్గొన్నారు.

## మేడే కార్మిక ఐక్యతకు సంకేతం

*అశ్వారావుపేట రూరల్, మే 1 ప్రభాతవార్త :*



మేడే అంతర్జాతీయ కార్మిక ఐక్యతకు సంకేతమని సిపిఎం జిల్లా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా జరిపారు. ఈ క్రమంలో హమాలీ అడ్డా, జిసిసి పంచాయతీ కార్యాలయం, పెయింటింగ్ కార్మికుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేశారు. పట్టణంలో ప్రదర్శన అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ దోపిడికి వ్యతిరేకంగా 8గంటల పని దినాల కోసం కార్మికుల హక్కుల కోసం ఆనాడు పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర మోడీ ప్రభుత్వం హరించి వేస్తుందన్నారు. మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకోవాలని, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పిట్టల అర్జున్, చిరంజీవి, నర్సింహారావు, అప్పన్న, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ద్వారానే యాదవులు కురుమలకు గుర్తింపు

**కారేపల్లి, మే 1, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే యాదవులకు కురుమలకు గుర్తింపు వచ్చిందని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు సింగరేణి మండల కేంద్రంలో సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్ అధ్యక్షతన కారేపల్లి లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2006లో ఫెడరేషన్ ఏర్పాటు చేసినరని టిఆర్ఎస్ ప్రభుత్వం కుర్మ యాదవులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నదని ఆరోపించారు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు రెండు అసెంబ్లీ ఎన్నికలలో గత ప్రభుత్వం మాయమాటలతో మోసం చేసి ఓట్లు వేయించుకోవడం జరిగిందని, దాదాపు 50 లక్షల జనాభా ఉన్న కురుమ యాదవులకు కేవలం 3 లక్షల మందికి కంటి తుడుపుగా గొర్రెలు ఇప్పించి, అది కూడా



దళారీలు, అధికార పార్టీ నాయకులు, అధికారులు కలిసి గొర్రెలు ఇప్పించడంలో మోసం చేయడం జరిగిందని విమర్శించారు. కురుమ యాదవులకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేసిందని, గొర్రెలకు భీమా చేయించింది, గొర్రెల సంఘాలు ఏర్పాటు చేసింది, ఎన్సీడీసీ స్కీముని ఏర్పాటు చేసింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరి కి ఒక లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇప్పించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో గత పథకాలు నెర వేర్చకపోగా వాటిని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే కురుమ యాదవులకు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వ నిధులతో మొదటిసారి గొర్రెల పంపిణీ జరుగుతున్న జరిగిన తర్వాత వందలాదిమంది యాదవుల డీడీలు తీసిన గొర్రెల పంపిణీ జరగలేదన్నారు గొర్రెల పంపిణీలు అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆయన అన్నారు. యాదవులకు న్యాయం జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేస్తే న్యాయం జరుగుతుందని దీనికోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి అత్యధికమెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్. దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య మాజీ ఎంపీపీ గడ్డం వెంకటేశ్వర్లు, దాసరి ఐలయ్య కిసాన్ శెల్ నాయకులు ఆవుల వేంకటేశ్వర్లు యాదవ్ బండారు మోహన్ రావు పచ్చిపాల వెంకట్ మధ్యపోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను హరిస్తున్న మోడీ ఫాసిస్టు పాలనను తిప్పి కొట్టాలి

**కారేపల్లి, మే 1,, (ప్రభాతవార్త) :** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజాపంథా), భారత కార్మిక సంఘాల సమైక్య ( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో 138 మే డే ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా సింగరేణి మండల కేంద్రంలో మరియు సోలార్ ప్లాంట్, మాదారం స్టీల్ ప్లాంట్, ఉసిరికాయలపల్లి ఆలియా తండా, టేకులగూడెం, పోలంపల్లి తండ, మాదారం, తొడితల గూడెం పంతులు నాయక్ తండ పలు గ్రామాలలో మేడే జండాలను బుధవారం ఎగరవేశారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కార్మికులకు ఏ విధమైన చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు లేకుండా కష్టానికి తగిన ఫలితం లేకుండా యజమానులు 14,15 గంటలు పని చేయిస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చూస్తున్న కాలంలో పని గంటలు తగ్గించాలని, 8 గంటల పని, విశ్రాంతి, 8 గంటల వినోదం కావాలని నినదిస్తూ కార్మిక వర్గం అమెరికా దేశంలో చికాగు నగరంలో కార్మికులు సమ్మె చేశారన్నారు కార్మికుల ఆకాంక్షలను అర్థం చేసుకోని వారి సమస్యలను పరిష్కరించవలసిన పాలకులు వారిపై కాల్పులు జరిపి నలుగురు కార్మికులను బలి తీసుకున్నారు అని తెలిపారు పాలకుల దుర్మార్గానికి వ్యతిరేకంగా, 8 గంటల





పని దినం కావాలని ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం మొత్తం పోరాటంలోకి రావడం వలన కార్మిక పోరాటాలకు భయపడిన యజమానులు, పాలకులు 8 గంటల పని దినం అమలు చేశారన్నారు. ముందు తరాల కార్మిక వర్గం అనేక పోరాటాలు, రక్త తర్పణలు చేసి హక్కులు సాధిస్తే 2014 లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజిస్తూ సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, 8 గంటల పని దినం లాంటి హక్కులను హరిస్తూ కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను ప్రైవేటు వ్యక్తులకు దోచిపెడుతుందన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల అవలంచిస్తున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించవలసిన అవసరం ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపి, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులను, దాని మిత్రపక్షాలు ఎన్ డి ఏ కూటమిని ఓడించాలన్నారు. లౌకిక వాద పార్టీలను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఐ ఎఫ్ టి యు నాయకులు పులకాని సత్తిరెడ్డి, ధరావత్ సక్రు, వద్దే వెంకటేశ్వర్లు, రావుల నాగేశ్వరరావు వేములపల్లి వీరన్న కోయిల శ్రీనివాసరావు (డ్రైవర్) బాలు బిక్కసాని భాస్కర్ లకుపతి తాటి పాపారావు రంగ్య వీరు పాషా నాగుల మీరా చల్ల రాజు శ్రీహరి కుమ్మరకుంట్ల నరేష్ కోయిల ఉపేందర్ కావేటి ఎంకన్న గూడూరు వీరబాబు కోయిల ఎంకన్న సనప రాంబాబు. వేములపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో కస్తూరిబా విద్యాలయం విజయకేతనం

**కారేపల్లి, మే 1, (ప్రభాతవార్త) :** తల్లిదండ్రులు చనిపోయిన వారి ఆశయాల కనుగుణంగా పట్టుదలతో నిరంతరం కృషి చేస్తూ తను చదువుతున్న విద్యాలయంలో 8.8 తో అత్యధిక జీపీఏ సాధించిన జీరేనా పలువురి మన్ననలను చూరగొన్నది సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన స్వర్గీయ గండు మల్లయ్య దంపతులకు ఇరువురు కుమార్తెలు ఉన్నారు చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయిన అమ్మమ్మ బంధువుల సహకారంతో విద్యను కొనసాగిస్తున్నది కృషి పట్టుదలతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలనే లక్ష్యమేవది ఫలితాలలో కస్తూరిబావిద్యాలయంలోనే ప్రథమ స్థానం రావడానికి దోహదం చేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సింగరేణి మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 95 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల. పది పరీక్ష ఫలితాలలో అత్యధికంగా జిపిఏ జి. రేనా తో పాటు 8.8, డి. కార్తిక 8.7, ఈ పూజ 8.7, బి. సౌజన్య 8.7, వై. మానస 8.5లతో మెరుగైన ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ మంగళవారం 10వ తరగతి పరీక్ష ఫలితాలు విడుదలైన సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతం వచ్చిందని, 8.8 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని అభినందించారు. మొత్తం విద్యార్థులు 37 మంది ఉండగా 35 మంది 95 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారని కో కృషి నియాదారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించుటకు కృషి చేసిన ఉపాధ్యాయుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



## బీఆర్ఎస్‌కు ధనియాకుల హనుమంతరావు రాజీనామా

**కామేపల్లి, మే 1 (ప్రభాతవార్త) :** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ధనియాకుల హనుమంతరావు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్‌రావుకు పంపించినట్లు తెలిపారు .కాగా హన్మంతరావు తన అనుచరులతో మరికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. హనుమంతరావు బాటలోనే మరికొం దరు కూడా పయనించనున్నట్లు సమాచారం.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మంచినీటి ఎద్దడి నివారణకు విస్తృత చర్యలు



**కారేపల్లి, మే 1,, (ప్రభాతవార్త) :** సింగరేణి మండలం కొత్తవ తండా గ్రామపంచాయతీలో మంచినీటి ఎద్దడి నివారణకు విస్తృత చర్యలు చేపట్టారు దీని కనుగుణంగా గ్రామపంచాయతీలో బుధవారం ఆరు మంచినీటి బోర్లను మరమ్మతులు చేయించారు. వేసవి తీవ్రత అధికం కావడంతో ప్రజలకు ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపట్టారు. పంచాయతీల గల బోర్లను రీ ప్రెస్సింగ్ చేయడంతో పాటు కొత్త పైపులు హ్యాండిల్స్ ను బిగించారు పంచాయతీ కార్యదర్శి ముఖ్య తిలక్ కిషోర్ మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటుడంతో బోర్ల ద్వారా నీటి సరఫరా తగ్గుతుందని తెలిపారు ప్రజలు అవసరాలకు అనుగుణంగా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు అవసరమైతే ప్రజలకు నీటిని పంచాయతీ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు పంచాయతీలో పశువులకు ఇబ్బందులు కలగకుండా నీటితొట్లను ఏర్పాటు చేస్తామన్నారు.

## వైరా నియోజకవర్గ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ను సన్మానించిన నేతలు



**కారేపల్లి, మే 1, (ప్రభాతవార్త) :** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల వైరా నియోజకవర్గ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ గా నియమించబడ్డ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని బుధవారం సింగరేణి మండలం గుంపెళ్లిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానించారు సన్మాన గ్రహీత మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ వచ్చే దిశగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు రుణమాఫీ విషయమై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు సన్మానించిన వారిలో భూంపెళ్లిగూడెం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఎర్రబెల్లి దుర్గా శ్రీను ఎర్రబెల్లి సుధాకర్ ఎర్రబెల్లి అనిల్ అందె స్వామి మానుకొండ గోపి పవన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంతను సందర్శించిన జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్

**కామేపల్లి, మే 1 (ప్రభాతవార్త):** పండితాపురం పశువుల సంతను ఉమ్మడి జిల్లా మార్కెటింగ్ అధికారి ఏఎం అలీమ్ బుధవారం సందర్శిం చారు. సంతలో క్రయ విక్రయాలను పరిశీలించారు. మార్కెటింగ్ ఫీజును చెల్లించి సహకరించాలని కోరారు. సిబ్బంది పనితీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మార్కెటింగ్ సేవలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది చాగర్ల లక్ష్మయ్య, రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలుపుకోసం వందనపు ఇంటి నుంచి ప్రచారం

## శ్రీకారం చుట్టిన ఎంఎల్ఏ రాగమయి

సత్తుపల్లి-ప్రభాతవార్త

గడచిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అబ్యర్థిగా డాక్టర రాగమయి దయానంద్ ఎంఎల్ఏగా పోటీచేసి తన ఎన్నికల ప్రచారాన్ని సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇండియన్ గ్యాస్ కంపెనీ డీలర్ వందనపు సత్యనారాయణ ఇంటినుంచి సెంటిమెంట్‌గా ప్రచారాన్ని మొదలెట్టారు. ఆనాడు వందనపు సత్యనారాయణ మంజుల దంపతులు, రాగమయి, దయానంద్‌లకు సాదరంగా ఆహ్వానించి పట్టువస్త్రాలు సమర్పించి, ఆశీర్వాదం అందించడంతో అదే సెంటిమెంట్ కారణంగా రాగమయి ఘన విజయం సాధించినట్లు



సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. అదే సెంటిమెంట్ ప్రకారం హనుమాన్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో కాంగ్రెస్ ఎంపి అబ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయం కోరుతూ బుధవారం ఎంఎల్ఎ, దయానంద్, పొంగులేటి సతీమణి శ్రీలక్ష్మిలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణ ప్రముఖులు సత్యనారాయణ స్వగృహానికి వెళ్ళగా, వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి తాంభూలాలిచ్చి ఆహ్వానించారు. ఈ ఇంటినుంచే సెంటిమెంట్‌గా పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ తోట సుజనారాణి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాళ్ళ రాంబాబు, మందపాటి పద్మావతిజ్యోతి, కంటె నాగలక్ష్మి, కాతూన్, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, ఎండి కమాల్‌పాషా, గోలి శ్రీనివాసరెడ్డి, దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మడి ప్రసాద్, బత్తుల భరత్, టోపి శ్రీను, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బిజేపిలను వంద మీటర్ల దూరంలో పాతిపెట్టండి

### - విభజన హామీలను అమలుచేయకుండా నెలకు నాలుగు దేశాలు పర్యటిస్తున్న మోడి- మంత్రి పొంగులేటి

తల్లాడ, మే 1, ప్రభాతవార్త

ప్రధాని నెలకు నాలుగు దేశాలు తిరగటం తప్పా విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదని, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోడి, బీఆర్ఎస్ పార్టీలను వంద మీటర్ల లోతులో పాతిపెట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం



రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన సమావేశం మండల కాంగ్రెస అధ్యక్షుడు కాపా సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ బిజేపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు గత పది సంవత్సరాల నుండి అవలంభించిన విధానాలపై దుమ్మెత్తి పోశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం డబ్బు, అధికారం, కొవ్వు బలంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయగా ప్రజాబలం ముందు ఆ ప్రభుత్వం నామరూపాల్లేకుండా పోయిందని అధికారం ఎప్పుడు ఎవడబ్బ సొత్తు కాదని, తాము ఎన్నికల ముందు త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, మీరు ప్రతిపక్షంలో



ఉంటారని చెప్పామని వెల్లడించారు. ఎప్పుడు ప్రభుత్వం అధికారంలో ఉంటుందనే భ్రమలో బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించి పుట్టగతుల్లేకుండా చేసుకున్నారని విమర్శించారు. బిడ్డ జైల్లో ఉండగా కేసీఆర్ దోచుకుంది దాచుకున్న డబ్బులు కాపాడటం కోసం కర్ర పట్టుకుని బయల్దేరారని బిడ్డజైలు నుండి బయటకు రావటం కోసం బిజేపితో కుమ్మక్కై ఖమ్మంలో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధిస్తే సంకీర్ణ ప్రభుత్వంలో నామ మంత్రి అవుతారని వ్యాఖ్యానించడం చూస్తే కేసీఆర్ బిజేపితో కుమ్మక్కై అయ్యారని స్పష్టం గా తెలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉండగా తెలంగాణకు రావాల్సిన నీటికి ఆంధ్రాకు తరలించి ప్రభుత్వం అధికారంలో కోల్పోయాక కల్లబొల్లి కబుర్లతో ప్రజల ముందుకు వచ్చ సొల్లు కబుర్లు చెబుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, బిజేపి తొత్తుగా మారడం వల్లే సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని ఆరోపణలు చేస్తున్నారని పొంగులేటి ధ్వజమెత్తారు. స్థానిక శాసనసభ్యురాలు, నియోజకవర్గ ఆడబిడ్డ మట్టా రాగమయి నియోజకవర్గ అభివృద్ధికి ఏది అడిగినా మంజూరు చేసేందుకు సిద్దంగా ఉన్నానని అర్హులైన ప్రతి ఒక్కరికి స్థలంతో పాటు పక్కా ఇల్లు మంజూరు చేస్తామని వాగ్దానం చేశారు. పార్లమెంట్ అభ్యర్థిగా రామసహాయంను అత్యధిక మెజార్టితో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా రఘురాంరెడ్డిని గెలిపించి రాహుల్‌కు కానుకగా ఇస్తే ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. తమ కుటుంబం



సేవ చేసేందుకు రాజకీయాల్లో వచ్చామని ఎన్నికల అనంతరం ముగ్గురు మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్, బాలసాని లక్ష్మీనారాయణ, మువ్వా విజయబాబు, మద్దినేని స్వర్ణకుమారి, పిడమర్తి రవి సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

**జనమే జనం...**

రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తల్లాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రింగ్ రోడ్ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసింది. వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు తరలిరాగా, రింగ్ రోడ్డు వరదను తలపించింది.

## పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు

తల్లాడ, మే 1, ప్రభాతవార్త

పది పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు (10/10) సాధించిన విద్యార్థులకు బుధవారం యూనివర్శల్ విద్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. కరస్పాండెంట్ టికె. ప్రసన్నన్ మాట్లాడుతూ కష్టపడి చదివి మండలానికి మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చిన విద్యార్థులు మరొక అడుగు ముందుకు వేసి చదువులో మరింత ప్రతిభ కనబరిచి, ఉన్నత స్థితిలో తల్లిదండ్రులు, గ్రామాలకు, మండలానికి పేరు ప్రఖ్యాతలు



తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను స్వీట్, బోకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా యూనివర్శల్ విద్యాలయం నుండి 10/10 జిపిఏ సాధించిన బి. శ్రీహర్షితరెడ్డి, విద్యార్థులను తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అభినందించారు.

## వాహనాల తనిఖీల్లో రూ. 1,30వేలు సీజ్

కారేపలి, మే 1, ప్రభాతవార్త :

కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద బుధవారం పోలీసులు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏలాంటి ఆధారాలు లేకుండా ఖమ్మం నుండి ఇల్లందు వెలుతున్న ముగ్గురు వ్యక్తుల దగ్గర మొత్తం రూ. 1,30వేలు పోలీసులు సీజ్ చేశారు. ఎటువంటి ఆధారాలు లేనందున ఎలక్షన్ కోడ్



ఉండడంతో ఒక వ్యక్తి దగ్గర రూ. 60వేలు మరో వ్యక్తి దగ్గర రూ. 70వేలు సీజ్ చేశారు. తగిన రిసిప్ట్ ఇచ్చి ఆధారాలు తీసుకొచ్చి చూపాల్సిందిగా కోరినట్లు ఎస్సై రాజారామ్ తెలిపారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## పది ఫలితాల్లో విజయభేరి మోగించిన అరుణోదయ




పెనుబల్లి, మే 1, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పెనుబల్లిలోని అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు పది పరీక్షా ఫలితాలలో విజయభేరి మ్రోగించారు. 100 శాతం ఉత్తీర్ణతతో పాటు వంగా రామచరణ్, పడిగల సాయి నందిని, చీమకుర్తి తనూజలు 10 జిపిఏ సాధించారు. అలాగే కేలోత్ మౌనిక 9.8 జిపిఏ సాధించింది. చార్ల శివ రామకృష్ణ 9.7, వసంత నంద కిషోర్ 9.7, షేక్ జువేరియా తబుస్సుమ్ 9.7, యలందల పూజిత 9.7, పల్లపు చరిష్మా ఉమ 9.7 జిపిఏ, కన్నెకంటి అభిరామ్, అభి వెంకట భాను ప్రకాష్, వంగా నాగశివేంద్రలు 9.5, కోట సుష్మ, భీమిరెడ్డి గీతిక, బోడపూట్ల మౌనిక 9.3, మాచవరపు కావ్యశ్రీ, సుగ్గల హర్షిత, ఉయ్యూరు నిరంజని, బాణోత్ ప్రసన్నకుమార్ 9.2, చిల్లపల్లి శశిఅభిలాష్, ఇస్లావత్ ప్రదీప్, 9.0 పాయింట్లు సాధించారు. వీరితో పాటు యశ్వంత్ ల నరసింహా, వేముల తేజస్విని, వేముల సాహితి, ఉప్పు హర్షిత శ్రీ, షేక్ అన్యలు ప్రతిభ కనబరచగా వీరిని పాఠశాల డైరెక్టర్లు బోడపట్ల శంకర్, వాంకుడోత్ శ్రీను నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ నేతాజీ ప్రసాద్ అభినందించారు.

## కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమించాలి


కల్లూరు, మే 1, ప్రభాతవార్త




కార్మిక చట్టాల పరిరక్షణకై ఉద్యమించాలని ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు కార్మికులను కోరారు. బుధవారం మే డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే జెండాలను ఆవిష్కరించారు. స్వాతంత్ర్యానికి పూర్వం వెట్టిచాకిరి ఉండేదని, ఒకే రోజు ఎన్ని గంటలు చేయాలో నిర్దేశం ఉండేది కాదని, తిరిగి అదే విధానం పునరావృతం అవుతుందని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ వ్యవస్థలో వెట్టిచాకిరి కనబడుతుందని అన్నారు. కార్మిక చట్టాల పరిరక్షణకై కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు దామాల దయాకర్‌రావు, వంశీ, ప్రమోద్, కార్మికులు కృష్ణ, సత్యవతి, రమాదేవి పాల్గొన్నారు.

## దేవునికి ఇష్టమైన రీతిలో నడవాలి

కల్లూరు, మే 1, ప్రభాతవార్త





ఆధునిక ప్రపంచంలో దేవునికి ఇష్టమైన రీతిలో నడుచుకోవాలని అంతరాష్ట్ర ఎంఎఫ్ ప్రొవెన్షియల్ మరియా జోజి కోరారు. పెద్దకోరుకొండి గ్రామంలో పునీత జోజప్ప దేవాలయ వార్షికోత్సవ పండుగను క్రైస్తవులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దేవునికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో పట్టుదలతో ఉండాలని ప్రత్యే పూజా ప్రార్ధనాలతో జీవితాన్ని సాక్ష్యమిస్తూ నిలబెట్టుకోవాలని క్రైస్తవులను కోరారు. గురువు ఉపాధ్యాయులుగా తర్ఫీదు పొందిన గురు ఉపాధ్యాయులకు మొదటి పట్టు ప్రమాణ స్వీకారాన్ని చేపట్టి అభిషేకించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు పౌలు, జోజి బాబు, జేసురాజు, రాజు, నరేష్, గాబ్రియేలు, కరుణాకర్, ఉదయకుమార్, కన్య స్త్రీలు, ఉపదేశకులు, యూత్ కమిటి సభ్యులు, పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి, తాళ్ళూరు వెంకటాపురం, చెన్నూరు, ఎర్రబోయినపల్లి క్రైస్తవులతో పాటు ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాల మత గురువులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# పాలేరుకు అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తా

## -బ్రతికున్నంత కాలం పాలేరు ప్రజలకు సేవ చేస్తా-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

## -ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి-కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, మే 1 ప్రభాతవార్త:*

పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు లాంటిదని, తనను గెలిపించిన పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎక్కవ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకు మూడు వేల 5వందల ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తే ఒక్క పాలేరు నియోజకవర్గంకు అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తానని ఆయన చెప్పారు. అర్హులైన పేదలకు ఇళ్ళు కట్టించి ఇచ్చే బాధ్యత తనదేనని ఆయన చెప్పారు. నేను బ్రతికున్నంత కాలం పాలేరు నియోజకవర్గం ప్రజలకు సేవ చేసుకుంటానని , మీ రుణం తీర్చుకోలేనిదని ఆయన చెప్పారు. సిపిఎం, సిపిఐ, టిడిపి పార్టీలు మద్దతుతో పోటీ చేస్తున్న ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ది రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేస్తున్న బిఆర్ఎస్, బిజేపి పార్టీలను ప్రజలు నమ్మవద్దని, ఆరెండు పార్టీలను బొందపెట్టాలని ఆయన చెప్పారు. ప్రజల చేతిలో అక్షింతలు పెట్టి ప్రధాన మంత్రి నరేంద్రమోడి మూడవసారి ప్రధానమంత్రి కావాలని పగటి కలలు కంటున్నాడని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి పదేళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న కేసిఆర్ శనిలాగ దాపురించి ధనిక రాష్ట్రాన్ని అప్పులమయంగా చేసి, ఒక లక్షా 50వేలు కోట్లు దాచుకున్నాడని ఆయన ఆరోపించారు. ఏనాడు ప్రజలను కలవని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నేడు మొసలి కన్నీళ్ళతో ప్రజలను మభ్యపెట్టేందుకు బస్సు యాత్ర చేస్తున్నాడని ఆయన విమర్శించారు.





తెలంగాణలో ఒక్క పార్లమెంట్ సీటు కూడా గెలిపించుకోలేని కేసిఆర్ బిఆర్ఎస్ అభ్యర్ది నామా నాగేశ్వరరావును కేంద్రంలో మంత్రిని చేస్తానని చెప్పడంలోనే బిఆర్ఎస్, బిజేపి పార్టీలు ఒక్కటేనని అర్దమౌతుందని ఆయన అన్నారు. దేశంలో ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలు గెలిపించుకుని రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ఆయన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికలలో తనను 57వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన పాలేరు నియోజకవర్గం ప్రజలు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ది రామసహాయం రఘురాంరెడ్డిని 80వేల ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హమీలను ప్రణాళికా బద్దంగా అమలు చేస్తానని ఆయన చెప్పారు. ఎన్నికల అనంతరం తాను ఒక్కో మండలానికి ఒక రోజు

కేటాయించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ది రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ నేను మీవాడినని, తన స్వగ్రామం చేగొమ్మ అని ఆయన చెప్పారు. జిల్లాకు చెందిన కాంగ్రెస్ పెద్దలు అందరిని కలుపుకుని పోయి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన చెప్పారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్ధ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, వజ్జ శ్రీనివాసరావు, మైసా శంకర్, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, కడియాల శ్రీనివాసరావు, గూడవల్లి రామబ్రహ్మం, లక్కం కొండలు, గుండా బ్రహ్మం, వేగినాటి లక్ష్మీనర్సయ్య, ముత్తినేని వీరయ్య, కట్టెకోల నాగేశ్వరరావు, రాయపూడి శ్రీనివాసరావు, కట్టెకోల సుధాకర్, కట్టెకోల నాగార్జున, కనమర్లపూడి రాము, కైలాసపు వెంకటేశ్వర్లు, రాయపూడి నారాయణరావు, తేజావత్ కోటేశ్వరరావు, గుడిపాటి ముక్కంటి, తేజావత్ శివాజీ, యడవల్లి నాగరాజు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేలకొండపల్లిలో మే డే వేడుకలు

*నేలకొండపల్లి, మే 1 ప్రభాతవార్త:*

మేడే పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి నందు సిపిఎం, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ వాటి అనుభంద కార్మిక సంఘాలైన సిఐటియు, ఐఎఫ్‌టియు, భవన నిర్మాణ కార్మిక సంఘం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ వివిద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లిలోని రావెళ్ళభవన్ వద్ద మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, ఖమ్మం రోడ్‌లో మండల సిఐటియు నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, కూసుమంచి రోడ్‌లో సిపిఎం నాయకుడు చారీ అరుణ పతాకాలను ఎగువేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో



సిపిఎం జిల్లా, మండల నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, బెల్లం లక్ష్మీ, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల భవన, నిర్మాణ రంగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేలకొండపలి ్లలోని పిఎస్సార్ సెంటర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద, ముజ్జుగూడెం, భైరవునిపల్లి, రామచంద్రాపురం గ్రామాలలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు ఎర్రజండాలను ఎగురవేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్‌కే.యాకూబ్, నాయకులు హుస్సేన్, వంశీ, నవెల శ్రీనివాసులు, పగిడికత్తుల సాలయ్య, వెంకట్, పెద్దపాక వెంకన్న, రాజపుత్ర జనార్దన్‌సింగ్, పిచ్చయ్య, సట్టు శ్రీను, నాగరాజు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, మండలంలోని వివిద గ్రామాలలో మేడే దినోత్సవ వేడుకలను వివిద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## గుండాలలో గర్భిణీలకు స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

*గుండాల, ప్రభాతవార్త:*

గుండాల మండల కేంద్రంలో గర్భిణీలకు స్కానింగ్ సెంటర్ లేకపోవడం వల్ల 60కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. బుధవారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన తుమ్మల నాగేశ్వర్‌రావుకు సంఘం సభ్యులు సమస్యలను వివరించారు. గతంలో గుండాల పిహెచ్‌సీకి స్కానింగ్ మిషన్‌ను ఇచ్చి మరల వేరే ఆసుపత్రికి పంపించారని తెలిపారు. గర్భిణీలు అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లిన గంటల తరబడి వేచిఉండాల్సి వుస్తుందని ఒక వేళ ఎక్కువ మంది ఉంటే మరుసటి రోజు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో మహిళలపై ఆర్థిఖ భారం పడుతుందని, ఎక్స్‌రే సౌకర్యం కూడా కల్పించాలని, ఇద్దరు వైద్యులకు బదులు ఒక్కరే ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆజాద్, నగేశ్; వినయ్, వెంకన్న, శ్రీదర్, వినయ్, ఉదయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బిఆర్ఎస్ సభలను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, మే 1 ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 2వ తేదీ సాయంత్రం 5గంటలకు చెరువుమాధారం, 6గంటలకు నేలకొండపల్లి నందు ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్ది నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే కార్నర్ మీటింగ్‌లను విజయవంతం చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు స్దానిక పత్రికా విలేకరుతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈ కార్నర్ మీటింగ్‌లలో ఖమ్మం పార్లమెంట్ బిఆర్ ఎస్ అభ్యర్ది నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, ఇతర ముఖ్యనాయకులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్నర్ మీటింగ్‌లకు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మండల టెన్త్ టాఫర్ భవ్యకు సన్మానం



*కామేపల్లి, మే 1 ప్రభాతవార్త:*

ముచ్చర్ల గ్రామంలో దేవెండ్ల సీతారాములు ధనలక్ష్మీ దంపతుల కుమార్తె భవ్య పదో తరగతిలో 9.8 జీపీఏ సాధించి మండల స్థాయిలో టాఫర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ తెలంగాణ వీఆర్ఓల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, ఖమ్మం ఏడీఏ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ధనూరి బాలరాజు నాగమణి దంపతులు, శ్రీ సాయి ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్ నిర్వాహకులు నర్సింగ్ రాజేష్ ఆధ్వర్యంలో భవ్యకు, ఆమె తల్లిదండ్రులకు బుధవారం శాలువా కప్పి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. మండల స్థాయిలో భవ్య టాఫర్ గా నిలిచి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఒక్కొక్కరు రూ.5 వేలు చొప్పున రూ.10 వేలు ప్రోత్సాహ నగదును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆత్మకూరి రాజేష్, పొన్నం లక్ష్మీ నారాయణ, చల్లా కాంతారావు, దేవెండ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరిక



*కామేపల్లి, మే 1 ప్రభాతవార్త:*

పాత లింగాల గ్రామంలో శాసనసభ్యులు కోరం కనకయ్య, టిపిసిసి జనరల్ సెక్రటరీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో జాస్తిపల్లి సొసైటీ డైరెక్టర్ దేవుళ్ళ యాదగిరి, గరిడేపల్లి సొసైటీ డైరెక్టర్ బట్టు రమేష్, పొన్నెకల్ ఎంపిటిసి సభ్యులు మాలోతు శంకర్ నాయక్‌లు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే, గోపాల్‌రెడ్డి కండువలు కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈనెల 6న కొత్తలింగాలలో నిర్వహిస్తున్న సభ విజయవంతం కొరకు పార్టీ శ్రేణులు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలోగింజల నరసింహారెడ్డి, ఏపూరి మహేందర్ కుమార్, మేకల మల్లిబాబు యాదవ్, షేక్ ఫత్తే మహమ్మద్, దుగ్గి కృష్ణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, ఇంజం నాగభూషణం, ఏపూరి లతా దేవి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, కిలారి కృష్ణయ్య, రెడబోతు గోపిరెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, మాలోతు శంకర్ నాయక్, గుగులోతు గబ్రు నాయక్, జర్పల లక్ష్మణ్ నాయక్, మాలోత్ సరిరామ్ నాయక్, బి.రాజేష్, గోపి, నల్లమోతు వెంకట నర్సయ్య పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటుహక్కును తప్పక వినియోగించుకోవాలి

**: కలెక్టర్ ప్రియాంక అలా**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే1 - ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రాధాన్యతను గుర్తెరిగి వయోజనులు తప్పనిసరిగా వారి ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఓటర్ల అవగాహన కార్యక్రమం స్వీప్‌లో భాగంగా బుధవారం ట్రాన్స్ జెండర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 18సంవత్సరాలు నిండి ఓటుహక్కును కలిగి ఉన్నవారు గుర్తింపు కార్డులతో వచ్చిన ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.



వందశాతం పోలింగ్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, కార్పెట్లు, తాగునీరు, వీల్‌చైర్‌ల సదుపాయాలను కల్పిస్తున్నామని, ఇంటి నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకోడానికి కల్పిస్తున్న రవాణా సదుపాయాన్ని అవసరమైనవారు వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం.విద్యాచందన, ఎన్నికల నోడల్ అధికారి రంగారావు, డీపీఎం నాగజ్యోతి, ఉద్యోగులు, ట్రాన్స్ జెండర్స్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి వనమా ఇంటికి వెళ్లిన కేసీఆర్

**- రాఘవ భుజం తట్టి గోహెడ్ అంటూ పలకరింపు**

**పాల్వంచ, మే 1 - ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్‌షోలో భాగంగా బుధవారం పాత పాల్వంచలోని వనమా స్వగృహానికి వెళ్లారు. అక్కడ మాజీ మంత్రి వనమా ఏర్పాటు చేసిన తేనీటి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా వనమా రాఘవ దంపతులు సీఎంకు పుష్పగుచ్చాన్ని అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. వనమా రాఘవ భుజం తట్టి గోహెడ్ అంటూ కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సంతోష్, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి కవిత, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్యానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి



**- ఓటర్లను ప్రలోభపెడితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా పోలీసు అధికారులతో సమీక్షించిన ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, మే 1 - ప్రభాతవార్త:** పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని, ఓటర్లను ప్రలోభపెడితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. పట్టణంలో ఐఎంఏ హాల్‌లో జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకొని ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా బాధ్యతగా పనిచేయాలని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన దగ్గర నుంచి ఎన్నికల సంఘం ప్రతీ కదలికను నిశితంగా పరిశీలిస్తుందని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఎన్నికల బందోబస్తు, ఇతర విధుల గురించి ఎవరికైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా వారు ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, డీఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్, రవీందర్‌రెడ్డి, చంద్రభాను, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్‌సింగ్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## 'పోరిక' ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**- ప్రతీ కార్యకర్త బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**- రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం**

**- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఆళ్లపల్లి, మే 1 - ప్రభాతవార్త:**



మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కార్యోన్ముఖులు కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పినపాక నియోజకవర్గంలోని ఆళ్లపల్లి మండలం కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశామన్నారు. సీపీఐ, సీపీఎం, టీడీపీ పార్టీలు బలపర్చిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామ నర్సయ్య, మాజీ ఎంపీపీ పడిగా సమ్మయ్య, వాసం శ్రీకాంత్, మహనమద్ అతహర్, ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులకు ఉచిత న్యాయ సేవలు

**ఖమ్మం లీగల్, మే 1, ప్రభాతవార్త:** ప్రతి ఒక్క కార్మికుడు తన హక్కులు గురించి తెలుసుకోవాలని కార్మికులను ఉద్దేశించి జిల్లా న్యాయసేవాధికార సంస్థ తరపున చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు తెలిపారు.మే 1న కార్మిక దినోత్సవం సందర్భంగా రోటరీనగర్ ఆటో యూనియన్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందించే పథకాల గురించి వివరించారు.కార్మికుల చట్టాలు మరియు హక్కులు అదే విధంగా మినమమ్ వేజెస్, బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడం,14 సంవత్సరాలలోపు ఉన్న వారిని పనిలో పెట్టుకోకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ యమ్.వలరాజ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ టి.శ్రీను,గాంధీ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం హీరో వెంకటేష్ కుమార్తె ప్రచారం



**ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వెంకటేష్ కుమార్తె ఆశ్రిత**



**ఖమ్మం ప్రభాతవార్త:** ఖమ్మం పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రముఖ సినీ హీరో విక్టరి వెంకటేష్ కుమార్తె ఆశ్రిత విస్తృత ప్రచారం చేపట్టారు. ఖమ్మంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రఘురాంరెడ్డి పేరు తెరపైకి రావడం ఆయన పేరు ఖరారు కావడంతో ఎన్నికల ఊపు జోరందుకుంది. హీరో వెంకటేష్‌కు, ఇటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి వియ్యంకుడు కావడంతో ఆయన గెలుపు కోసం వెంకటేష్ కుమార్తె ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓటర్లను అభ్యర్థిస్తూ కాంగ్రెస్‌కు ఓటు వేసి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆశ్రిత విజ్ఞప్తి చేశారు. మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కష్టపడే తత్వం, సేవ చేయాలనే దృక్పధం కలిగిన రఘురాంరెడ్డిని గెలిపించి ఆదరించాలని కోరారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

## -చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక సమస్యలపై పోరాడాలి

## -సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

కార్మికుల, కర్షకుల హక్కులను నేడు దేశాన్ని పాలిస్తున్న పాలకులు కాలరాస్తున్నారని చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాటం సాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, పట్టణ కన్వీనర్ ఎం.బి.నర్సారెడ్డిలు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణంలో కామ్రేడ్ చంద్రరావు భవన్ నందు వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన మేడే సభలో వారు ప్రసంగించారు. కార్మిక హక్కులు, పని గంటల సాధన కోసం ప్రాణత్యాగం చేసి



సాధించిన కార్మిక చట్టాలను నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని అన్నారు. దీని వలన కార్మికులకు సమ్మె చేసే హక్కు, ప్రశ్నించే హక్కు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ కార్మికుల ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. మతం, కులం, ప్రాంతం పేరుతో కార్మికులను ప్రజలను చీల్చి రాజకీయ ప్రయోజనాలు పొందాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే స్ఫూర్తితో దేశ రక్షణ కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికులు, కర్షకులు ఐక్యంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముందుగా సీఐటీయూ పతాకాన్ని పట్టణ కన్వీనర్ ఎం.బి. నర్సారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్, సీఐటీయూ పట్టణ నాయకులు ఎం.నాగరాజు, ఎం.వి.ఎస్.నారాయణ, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు డి.సీతాలక్ష్మి, పట్టణ నాయకులు జీవనజ్యోతి, ఎస్.భూపేంద్ర, రామకృష్ణ, కనకశ్రీ, నాగలక్ష్మి, లింగమ్మ, అజయ్‌కుమార్, రాయల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తమ ఉదారతను చాటుకున్నారు. అత్యవసరంలో పలువురు గర్భిణీ మహిళలకు రక్తదానం దానం తమ సేవా నిరతిని చాటుకున్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని గర్భిణీ మహిళ పి.చిన్నమ్మ ప్రసవం సమయంలో తీవ్ర రక్తస్రావం జరగడంతో వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని సూచించగా, వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యుడు కోమటిరెడ్డి చైతన్య ద్వారా ఓ పాజిటివ్ రక్తం, సురక్ష ఆసుపత్రిలో చుక్కన్న అనే మహిళలకు తీవ్ర రక్తహీనతతో బాధపడుతుండడంతో రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించడంతో పవన్ ద్వారా ఏ పాజిటివ్ రక్తం, అదేవిధంగా కిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న కృష్ణారెడ్డి అనే పేషెంట్‌కు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని సూచించగా వెంటనే స్పందించిన విశ్వనాథ్‌రెడ్డి ద్వారా ఓ పాజిటివ్ రక్తం, అలాగే తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న ఈశ్వరి అనే మహిళకు పి.ఠాగూర్ ద్వారా ఏబి పాజిటివ్ రక్తం, సరోజిని ఆసుపత్రిలో గర్భిణీ మహిళా సికిల్‌సెల్ ఎనిమియాతో బాధపడుతుండగా ట్రస్ట్ సభ్యుడు సీతారాంనాయక్ ద్వారా బి పాజిటివ్ రక్తాన్ని దానం చేయించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న అందరికి ఆదుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి మాట్లాడుతూ .. ఎండ తీవ్రతను సైతం లెక్క చేయకుండా అడగగానే స్పందించి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని బ్లడ్ బ్యాంకు నందు, అలాగే రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు రక్త నిల్వలు లేక పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున యువకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి బ్లడ్ బ్యాంకుల్లో రక్తం నిలువలు పెంచేందుకు కృషి చేయాలని యువతను కోరారు.

# మేడే సందర్భంగా ప్రతిభా పురస్కారాలు అందజేసిన టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలు

*సారపాక, ప్రభాతవార్త :*



కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా అన్ని యూనియన్‌ల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఐఐటీ, ఎన్ఐటీ, నీట్, నేషనల్స్ ఇన్స్టిట్యూట్‌లో సీటు సంపాదించిన విద్యార్థులకు, ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ నందు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన కార్మికులకు పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న కొంతమంది కాంట్రాక్ట్ కార్మికులకు యూనియన్ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ తరుపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటీసీ పీఎస్‌పీడీ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, చైర్మన్ గల్లా నాగభూషయ్య, ఎం.డి.అజీజ్, చావా మహేశ్వరరావు, కరి రాజేంద్రప్రసాద్, ముక్కు జీవన్‌రెడ్డి, అనిల్‌కుమార్, పోటు నరేష్, మిత్రపక్షాల నాయకులు, కార్యవర్గ సభ్యులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్ళూరి జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను సాధిద్దాం

## -సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ నాయకులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

అంతర్జాతీయ మేడే సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలో బుధవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. మండల పరిధిలోని అడవిరామారం, చెరుపల్లి, నారాయణరావు, తదితర గ్రామాల్లో కార్మిక జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ ... కార్మికుల, కర్షకుల పక్షాన ఎర్రజెండా పోరాటం సాగిస్తుందని, ప్రపంచంలో ఎవరికి లేని శక్తి ఎర్రజెండాకు ఉందని ఆయన గుర్తు చేశారు. కార్మికులు, రైతులు కర్షకులు విద్యార్థులు ఉద్యోగులు, మేధావులు రైతులు, రైతు కూలీలు ఒక్కటై ఒక సైన్యంలా నడవాలని, తమ హక్కులను కాపాడుకోవడానికి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిగల శివప్రసాద్, భీమరాజు, వీరస్వామి, భద్రయ్య, సురేష్, పార్వతి, రాజు, శంకర్, రామచిట్టి, భీమయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని చింతగుప్ప గ్రామశివారులో దుమ్ముగూడెం ఎస్సై పి.గణేష్ తన సిబ్బందితో కలిసి బుధవారం వాహన తనిఖీలు చేస్తుండగా అక్రమంగా నాటుసారాను తరలిస్తున్న ఒక వ్యక్తిని, మోటార్ సైకిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భూక్య నగేష్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో తక్కువ ధరకు నాటుసారాను కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రంలోని దుమ్ముగూడెం మండలంలోని విక్రయించడానికి తీసుకుని వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వాహనతనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి కంగారు పడుతూ అతను కనిపించగా మోటార్ సైకిల్‌పై 30 లీటర్ల నాటుసారాను గుర్తించి స్వాధీన పరుచుకున్నారు. పట్టుకున్న నాటుసారా ద్విచక్రవాహనాన్ని నిందితుడు భూక్య నగేష్‌ను అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అత్యధిక మెజార్టీతో ఎంపి అభ్యర్థిని గెలిపించాలి

## దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఎన్నిక ఖాయం

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

*పినపాక, మే 01, ప్రభాతవార్త*

రాష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సిపిఐ, సిపిఎం, టిడిపి, వామపక్ష పార్టీలు బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డులో గల జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో మండలాధ్యక్షులు రామనాథం అధ్యక్షతన బుధవారం జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాయం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలన్నా, దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలన్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మిత్ర పక్షాల నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని గ్రామ గ్రామ ఇంటింటికి తిరిగి కష్టపడి పని చేసి అత్యధిక మెజార్టీతో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అవినీతి, అహంకార టిఆర్ఎస్‌ను ఓడించారని అన్నారు మెనిఫెస్టోలో పార్టీ ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి పేదవానికి సిపిఐ న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య, టిడిపి నాయకులు పోటు రంగారావు, సిపిఐ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు నిమ్మల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చందా సంతోష్, కాటబోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ యువజన నాయకులు పోరిక సాయిరాం శంకర్, మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం, మిత్ర పక్షాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రామికుల పక్షాన పోరాడేది ఎర్రజెండా ఒక్కటే -సీపీయం

*చర్ల, ప్రభాతవార్త :*

కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు, అణగారిన శ్రామిక వర్గం పక్షాన నిరంతరం పోరాటం నిర్వహించేది ఎర్రజెండా మాత్రమేనని సీపీయం మండల కార్యదర్శి మచ్చ రామారావు పేర్కొన్నారు. మేడే సందర్భంగా మండలంలో సీపీయం కార్యాలయం బీఎస్ రామయ్య భవన్, మండల వ్యాప్తంగా గ్రామగ్రామాన ఆవిష్కరణలు చేసి సభలు, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చా రామారావు కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. సీపీయం పార్టీని కార్మిక ప్రజా పోరాటాలను బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివిధ గ్రామాల్లో జరిగిన మేడే ఆవిష్కరణలలో పార్టీ మండల కమిటీ సభ్యులు పొడుగు గంటి సమ్మక్క, బందెల చంటి, దొడ్డి హరినాధవర్మ, కారం నరేష్, తాటి నాగమణి, పి.పామర్, బాలాజీ, వరలక్ష్మి, లక్ష్మీనరసు తదితరులు నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కాపాడుకుందాం

*సారపాక ప్రభాతవార్త :*

కార్మిక చట్టాలను కాపాడుకుందామని, బీజేపీ మతోన్మాద, ప్రజావ్యతిరేక, సామ్రాజ్యవాద ప్రభుత్వాన్ని ఓడిద్దాం అంటూ సీపీయం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా లక్ష్మీపురం, బూర్గంపహాడ్, బీపీఎల్ గేట్, సారపాక పార్టీ కార్యాలయంలో జనరల్ బాడీ మీటింగ్ నాలుగు ప్రధాన సెంటర్‌లలో మేడే జెండాలను ఆవిష్కరించి కార్మికుల ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, హమాలీ, భవన నిర్మాణ కార్మికులు భయ్యా రాము, బర్ల తిరుపతయ్య, రాయల వెంకటేశ్వర్లు, పాపిని సరోజిని, శ్యామల అజయ్‌కుమార్, యార్లంకి అప్పారావు, ఎస్కే పాషా, బత్తుల గోపాలరావు, మర్రి వెంకట్‌రెడ్డి, బొళ్ళ ధర్మ, రోశమ్మ, దమయంతి, సి.హెచ్.రమణయ్య, వెంకట్‌రెడ్డి, ఒర్సు పండు తదితరులు పాల్గొన్నారు.

